జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 87 | హైదరాబాద్, జనవరి 18 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


# ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం

## వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం
## విధి విధానాల రూపకల్పనకు క్యాబినెట్ సబ్ కమిటీ



హైదరాబాద్ : స్కూల్, కాలేజీ ఫీజుల భారంతో ఆర్థికంగా చితికిపోతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు కేసీఆర్‌సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. స్కూల్, కాలేజీ ఫీజుల నియంత్రకు కొత్త చట్టం తీసుకురానుంది. సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఫీజుల అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. స్కూల్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం తెచ్చేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఫీజుల నియంత్రణ, ఇంగ్లిష్ మీడియం విద్యపై కొత్త చట్టం తెచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా అంశాలపై అధ్యయనం చేసి విధివిధానాలు రూపొందించేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. విద్యా మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కేటీఆర్, కొప్పుల ఈశ్వర్, హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావులు సభ్యులుగా సబ్ కమిటీ ఏర్పాటు చేశారు.రానున్న శాసన సభా సమావేశాల్లో ఫీజుల నియంత్రణ, ఇంగ్లిష్ మీడియం బోధనకు సంబంధించి కొత్త చట్టాన్ని తీసుకురావాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు (మిగతా 2లో..)

# బడ్జెట్‌లో రైతులకు..
# గుడ్‌న్యూస్ చెప్పనున్నారా.. ?

## ఎరువులపై సబ్సిడీ భారీగా పెరిగే అవకాశం ఉందా?



ఢిల్లీ: తమ ఉత్పత్తులను మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకు రైతులకు విక్రయించినందుకు ఎరువుల కంపెనీలకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో దాదాపు 19 బిలియన్ డాలర్లు కేటాయించే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫిబ్రవరి 1న బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎరువుల సబ్సిడీగా రూ. 1.4 లక్షల కోట్లు (18.8 బిలియన్ డాలర్లు) పెంచనున్నట్లు తెలుస్తోంది. ఇది మార్చి 31తో ముగిసిన సంవత్సరంలో రూ. 1.3 లక్షల కోట్లకు చేరుకుంది. ముడిసరుకు ఖర్చులు పెరగడం వల్ల ప్రజలు సబ్సీడీని పెంచాలని కోరుతున్నారు. అయితే ఎంతవరకు నెరవేరుస్తారో బడ్జెట్ 2022లో చూడాలి. దీనిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలుస్తోంది. పెరిగిన ఖర్చులు కీలకమైన ఎన్నికలకు ముందు లెక్కలోకి రానున్నాయి. అయితే అప్పటి నుంచి రద్దు చేసిన కొత్త చట్టాలకు వ్యతిరేకంగా భారీ నిరసనలను ఎదుర్కొని రైతులను గెలవడానికి పాలక బీజేపీ కీలక ప్రయత్నాలు చేస్తోంది.


# మరో ప్రపంచ క్రీడా సమరానికి
# అతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ..




హైదరాబాద్: ప్రపంచంలోని ఇతర నగరాలతో పోటీ పడి హైదరాబాద్ ఫార్ములా ఈ రేస్ కు వేదికైందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ నుండి మార్చి మధ్యలో ఫార్ములా– ఈ రేస్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి కేటీ రామారావు తెలిపారు. బేగంపేట లోని ఐటీసీ కాకతీయ హొటల్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఫార్ములా ఈ గ్రీన్‌కోతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం.. ఈ రెండు సంస్థల ఒప్పంద ఎమ్ఒయు సంతకాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , పరిశ్రమలు వాణిజ్యం, పురపాలక శాఖ మంత్రి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఫార్ములా ఇ అసోసియేషన్ , గ్రీన్‌కో నాయకత్వ బృందంలతో పాటు ఐటీ, (మిగతా 2లో..)

# 20 కోట్లకు చేరుకున్న ఇశ్రమ్ రిజిస్ట్రేషన్స్..

## రూ.2 లక్షల బీమా.. నిబంధనలు పాటించకుంటే రద్దు




ఢిల్లీ: మోడీ సర్కార్ ఎన్నో రకాల పథకాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ స్కీమ్ వల్ల వివిధ వర్గాల వారికి ఎంతో మేలు కలిగిస్తున్నాయి. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం కొత్త స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు ప్రయోజనం కలుగనుంది. మోదీ సర్కార్ ఇశ్రమ్ వెబ్‌సైట్ తీసుకువచ్చింది. అసంఘటిత కార్మికులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. పేరు నమోదు చేసుకున్న వారికి పలు రకాల ప్రయోజనాలు లభిస్తాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు 20 కోట్ల అసంఘటిత రంగంలోని కార్మికులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నట్లు ఈ–శ్రమ్ ప్లాట్‌ఫామ్ తెలిపింది. దీనిని సెప్టెంబర్ 2021లో (మిగతా 2లో..)

# తెలంగాణ ఆసుపత్రుల్లో కరోనా కలకలం..

## గాంధీలో 120 మంది సిబ్బందికి పాజిటివ్..!




హైదరాబాద్: తెలంగాణలో థర్డ్ వేవ్ కరోనా కమహమ్మారి కలకలం రేపుతోంది.. రాష్ట్రవ్యాప్తంగా పాజిటివ్ కేసుల సంఖ్య భారీగా నమోదవుతున్నాయి. మూడో విడతలో ఫ్రంట్ లైన్ వారియర్స్ సైతం రాకాసి కోరలకు చిక్కుకుంటున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది మూకుమ్మడిగా వైరస్ బారిన పడుతున్నారు.. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణలోట విద్యా సంస్థలకు రాష్ట్ర సర్కార్ సెలవులు ప్రకటించింది. కరోనా వ్యాప్తిని నియంత్రించేందుకు (మిగతా 2లో..)



# పంజాబ్ సీఎం అభ్యర్థి ఖరారు.. !

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఆ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ నేడు ప్రకటించనున్నారు. పంజాబ్ పర్యటన సందర్భంగా ఢిల్లీ సీఎం ఈ ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. (మిగతా 2లో..)

# హద్దుల్లో ఉండండి...: నితీష్ పార్టీకి బీజేపీ వార్నింగ్



పాట్నా: ఎవరి హద్దుల్లో వారు ఉండాలని, లేదంటే గట్టి సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యూనైటెడ్ పార్టీ నేతలకు బిహార్ బీజేపీ అధినేత సంజయ్ జైశ్వాల్ హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీని జేడీయూ నేతలు తరుచూ ట్విట్టర్‌లో ట్యాగ్ చేస్తుండడంపై ఆయన పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానితో ట్విట్టర్–ట్విట్టర్ అంటూ ఆడొద్దని అన్నారు. సినీ రచయిత జయ ప్రకాష్ సిన్హాకు ఇచ్చిన పద్మశ్రీని వెనక్కి వెనక్కి తీసుకోవాలంటూ జేడీయూ నేతలు డిమాండ్ చేస్తున్నారు. వాళ్లు చేసే ట్వీట్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని ట్యాగ్ చేస్తున్నారు. చక్రవర్తి అశోకుడిపై సిన్హా చేసిన వ్యాఖ్యల కారణంగా అవార్డు వెనక్కి తీసుకోవాలని జేడీయూ నేతలు డిమాండ్ చేస్తున్నారు. నిజానికి, అశోకుడిని ఔరంగాజేబ్‌ని సమానంగా చూపించడంపై సిన్హాపై సంజయ్ జైశ్వాల్ కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్కానీ, జేడీయూ నేతలు ఈ విషయాన్ని పెద్దతి చేయడం, ప్రధాని మోదీని ట్యాగ్ చేసి ట్వీట్లు చేయడం ఆయనను విసుగు తెప్పించినట్లు ఉంది. (మిగతా 2లో..)

# ఇమ్రాన్‌ఖాన్ అంతర్జాతీయ బిచ్చగాడు: జమాతే ఇస్లామీ చీఫ్



ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై జమాతే ఇస్లామీ (జేఐ) చీఫ్ సిరాజుల్–హక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇమ్రాన్‌ను 'అంతర్జాతీయ బిచ్చగాడు' అని అభివర్ణించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభంతోపాటు అన్ని సమస్యలకు ఆయనే కారణమని ఆరోపించారు. ఆయనను సాగనంపితే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లాహోర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం పెట్రో ధరలను దారుణంగా పెంచేసిందని మండిపడ్డారు. ఇమ్రాన్, పాకిస్థాన్ రెండూ కలిసి పనిచేయడం సాధ్యం కాదన్నారు. దేశ రాజకీయాల్లో కూడికలు, తీసివేతలకు చోటు లేదని, ఇమ్రాన్ నిష్క్రమణ ఒక్కటే అన్ని సమస్యలకు చక్కని పరిష్కారమని అన్నారు. రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) చుట్టూ పాకిస్థాన్ చక్కర్లు కొడుతుండడంపై సిరాజుల్ మాట్లాడుతూ.. ఇమ్రాన్ ఓ అంతర్జాతీయ బిచ్చగాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీటీఐ సారథ్యంలోని పాక్ ప్రభుత్వం ఇక దేశాన్ని పాలించలేదంటూ నిప్పులు చెరిగారు.


PAY BACK TO SOCIETY – SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna


Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | |
|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 |
| | 7660027696, 7660027664 |
| Vijayawada | 76600 27670, 900062111 |
| Tirupathi | 94400 77239 |
| Bapatla | 94403 20562 |
| Ponnur | 99089 91763 |
| Cherukupalli | 79958 56068 |
| Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## నేడే నందమూరి తారక రామారావు వర్ధంతి



బోనకల్, జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 26 వ వర్ధంతి సందర్భంగా 18 -1- 2022 మంగళవారం రోజున ఉదయం 9-30 నిమిషాలకు బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ, మరియు అన్నదాన కార్యక్రమం జరుపబడునని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడురావుట్ల సత్యనారాయణ తెలిపినారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు,మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగాఆయన కోరినారు.

## బనిగండ్లపాడు ఎస్సీ కాలనీలో గల అంగనవాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి:సోమవారం నాడు బనిగండ్లపాడు ఎస్సీ కాలనీ నందు గల అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలను పరీక్షించి టాబ్లెట్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించే కిట్లను వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ప్రభుత్వం వారు అందించే ప్రయోజనాలు పొందాలని 102,108 సేవలను వినియోగించుకోవాలని సుఖ ప్రసవాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం రత్నమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చావా వినయ్ అవినాష్ జ్ఞాపకార్థంగా రైతు వేదికకు 20 కుర్చీలు వితరణ



బోనకల్ ,జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం లో గోవిందాపురం ఏ గ్రామంలో ఉన్నటువంటి భాగం నాయుడు బాలినేని విమల స్మారకార్థం నిర్మించిన రైతు వేదిక కి కలకోట కు చెందిన చావా రాజేష్ వారి తల్లి అయిన చావా వినయ్ ,చావా అవినాష్ జ్ఞాపకార్థం 20 కుర్చీలను ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ జిల్లా నాయకులు దిశా కమిటీ సభ్యులు కోటా రాంబాబు హాజరై వారి చేతుల మీదగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు భాగం నాగేశ్వరావు, గ్రామ రైతు కోఆర్డినేటర్ భాగం మధుసూదన్ రావు, గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాస రావు, షేక్ పకీర్ సాహెబ్, వడ్డెబోయిన సతీష్, కావూరి శంకర్రావు, భాగం రాధాకృష్ణ, వడ్డెబోయిన పెద్ద చుక్కయ్య, మేదరమెట్ల హనుమంతరావు, షేక్ జాన్ మియా తదితరులు పాల్గొన్నారు.

# గుడ్‌న్యూస్ చెప్పనున్నారా.. ?

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలోని 1.4 బిలియన్ల జనాభాలో దాదాపు 60 శాతం మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఎన్నికలలో గెలవడానికి వారి మద్దతు ఎంతో కీలకం కానుంది. 2021 ఫిబ్రవరిలో విడుదల చేసిన బడ్జెట్‌లో దాదాపు రూ. 80,000 కోట్లు కేటాయించిన తర్వాత నిరసనల మధ్య ప్రభుత్వం ప్రస్తుత సంవత్సరంలో ఎరువుల సబ్సిడీని గణనీయంగా పెంచవచ్చని భావిస్తున్నారు.

## మరో ప్రపంచ క్రీడా సమరానికి అతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ..

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల శాఖలకు చెందిన సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్ లో త్వరలో మొబిలిటీ క్లస్టర్ ఏర్పాటు దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు చేస్తోందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరాంతంలో ఫార్ములా ఈ రేస్ హైదరాబాద్ లో జరగనుందన్నారు. ఈ సందర్భంగా నగరంలో మూడురోజుల పాటు ఈవీ ఎక్స్పో నిర్వహిస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. తద్వారా ఇక్కడి పెట్టుబడి అవకాశాలు, టెక్నాలజీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీ కంపెనీలకు వివరిస్తామన్నారు. ఫాస్టెస్ట్ గ్రోయింగ్ స్పోర్ట్ ఫార్ములా ఈ ఎలక్ట్రిక్ మొబిలిటీ ను ప్రోత్సహించే రేస్ ఫార్ములా ఈ .. సీతారాంపూర్, దివిటిపల్లి, షాబాద్ లో ఈవీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు.కార్బన్ ఉద్గారాలు తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన మంత్రి కేటీఆర్.. అప్పుడే మెరుగైన భవిష్యత్తు మన సొంతమవుతుందన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ హైదరాబాద్ ఈవీ గమనంలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ ఎఫ్ ప్రధాన లక్ష్యం సునీల్ మాదిగ



ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి:సకినవీడు ఎం ఎస్ ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక ఎం ఎస్ ఎఫ్ గ్రామ అధ్యక్షుడిగా గట్టి గుండె ఠాగూర్ మాదిగ ఎన్నిక మన శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మన చేయాలని ఎం ఎస్ ఎఫ్ కమిటీలు నిర్మాణం జరగాలని ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో కూరపాటి సునీల్ మాదిగ అధ్యక్షతన ఎం ఎస్ ఎఫ్ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సునీల్ మాదిగ మాట్లాడుతూ కులం పేరు చెప్పుకోడానికి భయపడ్డ మాదిగలు అదే కులం పేరుతో సంఘం ఏర్పాటు చేసి సమాజంలో ఉన్న వివిధ సమస్యలపై పోరాటం చేసి విజయం సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కే ఉందని ఏ రాజకీయ పార్టీ చేయలేని సాధించలేని సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై పోరాటం చేసి విజయం సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కి ఉంటుందని వర్గీకరణ ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమని భవిష్యత్తులో వర్గీకరణ సాధనతో పాటు రాజ్యాధికారం బి వైపు ప్రయాణం చేస్తుందని ఈ ప్రయాణంలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది మాట్లాడిన అనంతరం కమిటీ నిర్మాణం చేయడం జరిగిందిఎం ఎస్ ఎఫ్ కమిటీ లో గ్రామ అధ్యక్షుడిగా గట్టి గుండె ఠాగూర్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా చాట్ల విజయ్ మాదిగను, ప్రధానకార్యదర్శిగా చింతల దినేష్ మాదిగ, సహాయ ప్రధాన కార్యదర్శి గాచింతిరాల సుమంత్ మాదిగ, కార్యవర్గ సభ్యులు, చింతిరాల ఉదయ్ కిరణ్ మాదిగ, ఇడుపుల పాటి నరేష్ మాదిగ, వెల్లంకి పవన్ మాదిగ, వెల్లంకి నవీన్ మాదిగ,చితిరాల ఉదయ్ కిరణ్ మాదిగ,చాట్ల వెంకటేశ్వర్లు మాదిగ, వెల్లంకి కరుణాకర్ మాదిగ, చింతిరాల శేషుబాబు మాదిగ ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థులందరూ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు తెరిపించాలని పిఎం కు కార్డులు పంపిన విద్యార్థులు




జన్నారం రూరల్ జనవరి 17 ప్రజాపాలన:- కోవిడ్-19 కారణంతో మూసివేసిన పాఠశాలలను తగిన జాగ్రత్తలు పాటిస్తూ యాదవిదిగా పూణాప్రారంబించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మండల కేంద్రంలోని స్టేట్స్ ఆంగ్లా భాషకు చెందిన విద్యార్థులు పోస్టు కార్డులు వ్రాశారు, సోమవారం స్థానిక విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ గతంలో కోవిడ్-19 తో పాఠశాలలను మూసివేయడం వల్ల విద్యాపరంగా నష్టపోయామని మరోసారి మూసివేయ వద్దని విద్యార్థులు కోరారు.

# ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం

(మొదటి పేజీ తరువాయి)

మన ఊరు మన బడి కార్యక్రమాన్ని తీసుకురానుంది. అందులో భాగంగా సుమారు 7 వేల కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేయనున్నారు. ఏపీలో అమలవున్న నాడు నేడు ప్రోగ్రాంని ఇటీవల తెలంగాణ అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. తదనుగుణంగా మన ఊరు మన బడి కార్యక్రమానికి రూపకల్పన జరిగినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఆసుపత్రుల్లో కరోనా కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను కఠినతరం చేసే దిశగా యోచిస్తోంది.

తాజాగా గాంధీ ఆస్పత్రి, ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో భారీగా కరోనా కేసులు నమోదయ్యాయి. గాంధీ హాస్పిటల్‌లో 120 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో అక్కడ సిబ్బంది, పేషెంట్లు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గాంధీ హాస్పిటల్‌లో చాలా మందికి కరోనా లక్షణాలు ఉండడంతో వారందరూ కరోనా పరీక్షలు చేయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే 40 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్లు, 38 మంది హౌస్ సర్జన్లు, 35 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు, ఆరుగురు ఫ్యాకల్టీ మెంబర్లకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పరీక్షలు చేయించుకున్న మరికొందరు వైద్య సిబ్బంది రిపోర్ట్స్ రావాల్సి ఉంది. ఇటు, ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉన్న 57 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. అలాగే అక్కడి 9 మంది వైద్య సిబ్బంది కూడా వైరస్ బారిన పడ్డారు. దీంతో అక్కడ కరోనా లక్షణాలు ఉన్న వారికి కూడా ఆసుపత్రి అధికారులు టెస్టులు చేయిస్తున్నారు. కాగా, పలు పోలీస్ స్టేషన్లలో కూడా అధిక సంఖ్యలో సిబ్బంది కరోనా బారిన పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పీఎస్‌లో 16 మందికి, యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పీఎస్‌లో 12 మంది సిబ్బందికి వైరస్ సోకింది..

## హద్దుల్లో ఉండండి...: నితీష్ పార్టీకి బీజేపీ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా స్పందిస్తూ "కూటమి బలంగా, ఎక్కువ రోజులు ఉండాలంటే కూటమిలోని పార్టీల నేతలు ఎవరి పరిమితుల్లో వారు ఉండాలి. ఒక వైపు నుంచే ఇలంటిది ఆశించడం సమంజసం కాదు. రాష్ట్రపతి ఇచ్చిన అవార్డును వెనక్కి తీసుకొమ్మని ప్రధానమంత్రిని డిమాండ్ చేయడం ఏంటి? 74 ఏళ్ల పద్మ అవార్డుల చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. రెజ్లర్ సుశీల్ కుమార్‌పై హత్యా ఆరోపణలు వచ్చినప్పటికీ అవార్డు వాపసు అంశంలో ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు లేని కారణంగా వెనక్కి తీసుకోలేమని రాష్ట్రపతి తెలిపారు. కాబట్టి మోదీతో ట్విట్టర్ ట్విట్టర్ అంటూ ఆడే ఆటలు ఆపేయండి. లేదంటే బిహార్‌లోని 75 లక్షల మంది బీజేపీ కార్యకర్తలు సమాధానం చెప్తారు" అని రాసుకొచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ బిహార్‌లో ప్రభుత్వాన్ని మంచి వాతావరణంలో శాంతియుతంగా నడిపించాలని, అందుకు ఇరువైపుల నుంచి సహకారం ఉండాలని గుర్తు చేశారు. ఏదైనా సమస్య ఉంటే ఇరు వర్గాలు కూర్చొని తేల్చుకోవాలని కోరారు. అయితే చివరగా 2005కి ముందు ముఖ్యమంత్రి నివాసంలో హత్యలు, కిడ్నాప్‌లు జరిగేవని, ఇప్పుడు అలా మారడం తమకు ఇష్టం లేదంటూ సంజయ్ జైశ్వాల్ చేసిన వ్యాఖ్యలపై నెటిజెన్లు ఎక్కువగా చర్చించుకుంటున్నారు.

## పంజాబ్ సీఎం అభ్యర్థి ఖరారు.. !

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జాతీయ కన్వీనర్ అయిన కేజ్రీవాల్ మంగళవారం పంజాబ్‌లోని మొహాలిలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తారని సమాచారం. పంజాబ్‌లోని 117 స్థానాలకు గాను గత ఎన్నికల్లో ఆప్ 17 స్థానాలు సాధించి ప్రధాన ప్రతిపక్ష హోదా సంపాదించుకుంది. వచ్చే నెల 20న పంజాబ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అభ్యర్థిని మీరే నిర్ణయించాలంటూ కేజ్రీవాల్ ఆ అవకాశాన్ని ప్రజలకే ఇచ్చారు. ఇందుకోసం ఓ నంబరు కూడా కేటాయించారు. కేజ్రీవాల్ ప్రకటనకు విశేష స్పందన లభించింది.96 గంటల్లో ఏకంగా 19 లక్షల మంది తమ అభిప్రాయాలను తెలియజేశారని పంజాబ్ ప్రతిపక్ష నేత హర్పాల్ సింగ్ చీమా తెలిపారు. వీరిలో 6.5 లక్షల మంది వాట్సాప్ ద్వారా వెల్లడించగా, దాదాపు 2.25 లక్షల్ మంది వాయిస్ మెసేజ్ ద్వారా, 8 లక్షల మంది వాయిస్ కాల్ ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించినట్టు చెప్పారు. సంగ్రూర్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న పంజాబ్ 'ఆప్' చీఫ్ భగవంత్ మాన్ వైపు ఎక్కువమంది ప్రజలు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. పంజాబ్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించినప్పటికీ తాను ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోబోనని కేజ్రీవాల్ పలు సందర్భాల్లో తెలియజేశారు.

## 20 కోట్లకు చేరుకున్న ఇశ్రమ్ రిజిస్ట్రేషన్స్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. అసంఘటి రంగానికి చెందిన 16 నుంచి 56 సంవత్సరాల మధ్య ఉన్నవాళ్లు ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వివరాలు సరిగ్గా లేకుంటే కార్డు రద్దు..

కాగా, ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకునే వారు పూర్తి వివరాలు అందజేయాల్సి ఉంటుంది. పాన్ నెంబర్, ఆధార్ నెంబర్‌తో పాటు ఇతర వివరాలు అందించాలి. ఒకవేళ వివరాలు సరిగ్గా లేనట్లయితే రిజిస్టేషన్ రద్దు అవుతుంది.

రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఎలా..?

ముందుగా మీరు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత మీరు సెల్ఫ్ రిజిస్ట్రేషన్‌పై క్లిక్ చేయాలి. దీని తరువాత మీరు ఆధార్‌తో లింక్ చేయబడిన నెంబర్‌తో ఓటీపీ ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఆధార్ నెంబర్‌ను నమోదు చేసి ఓటీపీ ద్వారా ప్రక్రియను కొనసాగించాలి. మీ సమాచారం తెరపైకి వస్తుంది. మీరు దానిని అంగీకరించాలి.

మీరు సులభంగానే ఇశ్రమ్ పోర్టల్‌లోకి వెళ్లి లాగిన్ కావచ్చు. దీని కోసం ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు. ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటివి ఉంటే సరిపోతుంది.

## పంచాయితీ కార్యదర్శులకు ఆదేశాలు



ఇబ్రహీంపట్నం జనవరి 17ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం రోజు పంచాయతీ కార్యదర్శులకు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఏపీడి సక్రియ నాయక్, ఎంపీవో లక్ పతి నాయక్ ఆధ్వర్యంలో లేబర్ మొబిలైజేషన్, డ్రాయింగ్ ఫ్లాట్ ఫాం, వ్యాక్సినేషన్, హౌస్ టాక్స్, సోషల్ఆడిట్, హరితహారం, శానిటేషన్, మరియు ఇతర అంశాలపై త్వరిత గతిన పూర్తి చేయుటకు సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ లకు మరియు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగినది. ప్రతి గ్రామ పంచాయతీకి 30 మంది చొప్పున లేబర్ కు డిమాండ్ పెట్టి వారికి పని కల్పించుటకు ఆదేశించడం అయినది.. ఈరోజు నుంచి రాగా సాఫ్ట్వేర్ నుంచి ఎన్ఆర్ఈజీఎస్ సాఫ్ట్ వేర్ కు మార్పు జరిగినది. సాఫ్ట్ వేర్ సంబంధించిన మార్పు గురించి టెక్నికల్ అసిస్టెంట్ లకు మరియు పంచాయతీ కార్యదర్శి లకు ఏపీడి సక్రియ నాయక్ గారు వివరించినారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లలిత, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా విక్రయదారులపై ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీఎస్




వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : వికారాబాద్ జిల్లా లోని వికారాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నిషేదిత గుట్కాను అమ్ముతున్నా దుకాణాలపై జిల్లా టాస్క్ ఫోర్స్, టౌన్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి ఐపిటఎస్ ఆదేశాల మేరకు వికారాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని శివారెడ్డి పేట్, ఎన్నెపల్లి చౌరస్తా దగ్గర గల షాప్ లలో తనిఖీ చేయగా అందులో 8000 విలువ గల నిషేధిత సిగరెట్ లు, హుక్క ఫ్లేవర్ లు లభించాయి మరియు పాన్ షాప్ లలో మరియు అతని ఇంట్లో సోదాలు చేయగా 35000 విలువ 11,300గుట్కా ప్యాకెట్లు లభ్యం అయ్యాయి. సుమారు 1,05,000/- విలువ గల గుట్కా మరియు జర్దా ప్యాకెట్లు స్వాధీనం, ముగ్గురు నిందితులను అదుపులో తీసుకున్నారు. అదేవిదంగా నిన్న కోట్‌పల్లి పిఎస్ పరిధిలో పేకాట ఆడుతున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ లు దాడి చేసి 13 మంది ని అదుపులోకి తీసుకొని వారినుండి 77,290రూ.ల నగదు,13సెల్‌ఫోన్‌లు,5 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. కోటపల్లి పిఎస్ లో కేసు నమోదు చేయబడింది అధేవిదంగా జిల్లాలో అనుమతులు లేని అక్రమ వ్యాపారాలు, క్రికెట్ బెట్టింగ్, గేమింగ్ , నకిలీ విత్తనాలు, గంజాయి, గుట్కా , మట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పి గారు అన్నారు.

## కరోనా నిబంధనలు పాటించండి: ఎస్సై తేజావత్ కవిత



బోనకల్ జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం లో కరోనా విపరీతంగా విజృంభిస్తున్న సమయంలో మండలంలోని గ్రామాల ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని ఎస్సై తేజావత్ కవిత ప్రజలను కోరారు. మండలంలోని పోలీసు వారి అనుమతి లేకుండా ఎటువంటి శుభకార్యాలు,నమావేశాలు,ర్యాలీలు జరపకూడదని, ప్రజలు ప్రతి ఒక్కరూ విదిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని, ప్రజలు మాస్కులు లేకుండా తిరిగినచొ 1000 రూపాయలు జరిమాన విధించబడునని , ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి కరోనా, ఒమీక్రాన్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు గుంపులు గుంపులుగా నిలబడరాదని పోలీసు వారు ఇచ్చే సలహాలను దిక్కరించినచొ వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఆమె తెలిపినారు.

## ఇమ్యూనిటీ బూస్టర్ హోమియో మందులు పంపిణీ



మేడిపల్లి, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి10వ డివిజన్లో ప్రాంతీయ పరిశోధనా సంస్థ ,ఆయుష్ మంత్రిత్వ శాఖ వైద్యులు మరియు సిబ్బందిచే హోమియోపతి ఇమ్యూనిటీ బూస్టర్ మందుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్య ప్రారంభించారు. డివిజన్లోని పలు కాలనీలలో హోమియోపతి ఇమ్యూనిటీ బూస్టర్ మందులను సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్య మాట్లాడుతూ థర్డ్ వే కరోనా కాలంలో ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మకు బాలయ్య, డివిజన్ టీఆర్ఎస్ అధ్యకుడు వెల్లంకి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి బైర బోయిన మల్లేశ్, కమిటీ సభ్యులు చక్రవర్తి, డివిజన్ ఆఫీసర్ కుమార్ మరియు కాలని వాసులు పాల్గొన్నారు.

## పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## జై భీం

బహుజన రాజ్యాధికారం కోరుకునే మిత్రులందరికీ ప్రతిరోజు సామాజిక సమస్యలు ఎదురవుతూనే ఉంటాయి. ఇలాంటి సమస్యల మీద మనం పోరాడుతూ ఉంటే బహుజన రాజ్యాధికారం కోసం పోరాడే శక్తిని కోల్పోతాం . బహుజన రాజ్యాధికారం వస్తే సమస్యలన్నిటికీ పరిష్కారం దొరుకుతుంది. అందువల్ల బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి బహుజనుడు, రెండు సంవత్సరాలు బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. బహుజన రాజ్యాధికారం సాధిద్దాం – బహుజన సమస్యలను బొంద పెడదాం – పూలే – అంబేడ్కర్ కోరుకున్న సమన్యాయం తీసుకొద్దాం.

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఒక NGO (స్వచ్ఛంద సంస్థ). ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, సామాజిక – రాజకీయ కార్యకర్తలు సభ్యులుగా చేరవచ్చు. వెబ్ సైట్ ద్వారా www. puleambe dkarrajyad hikarasamit hi.com సభ్యులుగా చేరి బహుజన రాజ్యాధికారానికి మద్దతివ్వండి బహుజన రాజ్యాధికార సాధన కోసం పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రెండు రకాల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

1 సామాజిక రాజకీయ మార్పు కోసం రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో గల 47 జిల్లా పరిషత్, 1260 మండల పరిషత్, 1049 జెడ్పిటీసీ, 13036 ఎంపీటీసీ, 294 అసెంబ్లీ, 42 పార్లమెంట్స్, రాష్ట్ర స్థాయిల్లో PARS కమిటీల నిర్మాణం.

2 సామాజిక రాజకీయ మార్పు కోసం మద్దతునిచ్చేనందుకు జిల్లా పరిషత్, మండల పరిషత్, అసెంబ్లీ, పార్లమెంట్, రాష్ట్ర స్థాయిల్లో సామాజిక ఏ సోషల్ ఆర్గనైజేషన్స్ నిర్మాణం . వీటిని పార్స్ అనుబంధ సంఘాలుగా నిర్మిస్తున్నాం.

1 అభ్యుదయవాదులు సంఘం
2స్త్రీల సంఘం
3యువజన సంఘం
4 రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
5 ఎన్జీవోల సంఘం
6కార్మికుల సంఘం
7 డాక్టర్ సంఘం
8 లాయర్ల సంఘం
9 ఇంజనీర్ సంఘం
10.ఉద్యోగస్తుల సంఘం
11.రిటైర్డ్ టీచర్స్ సంఘం
12.ఆటో రిక్షా సంఘం సంఘం
13 లారీల సంఘం
14 కార్ల సంఘం
15 భవన కార్మిక సంఘం
16 పూలే యువజన సంఘాలు
17 అంబేడ్కర్ యువజన సంఘాలు
18 సావిత్రిబాయి సంఘాలు
19 బాడీ డోనర్స్ ఆర్గనైజేషన్స్ (శరీర అవయవ దాన సంఘాలు )
20 సమాచార హక్కు అమలు ( RTI Act Activists) సంఘాలు
21 సాంస్కృతిక సంఘాలు
22 కవులు రచయితల సంఘాలు
23.హ్యూమన్ రైట్స్ సంఘాలు
24 వ్యాపారవేత్తల సంఘాలు
25.ప్రవాస భారతీయ సంఘాలు NRI Associations
%26 సోషల్ మీడియా విభాగం
27.వ్యవసాయ దారుల విభాగం
28.వ్యవసాయ కూలీల విభాగం
29.ట్రాన్స్ జెండర్ విభాగం
30 ఫిజికల్లీ చాలెంజ్డ్ విభాగాలు
31.ఎక్స్ సర్వీస్ మెన్ విభాగం
32.బ్లడ్ డోనర్స్ విభాగం
33.సంచార జీవుల విభాగం

ఇంకా కొన్ని అనుబంధ సంఘాలను కూడా ఏర్పాటు చేయబడును.

**డాక్టర్.కె శివ భాగ్యా రావు బహుజన్**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి**

# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్

వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సూచించారు. సోమవారం పరిగి పోలీస్ స్టేషన్, పరిగి సర్కల్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణ, సమయపాలన, వృత్తిపట్ల నిబద్ధత, నీట్ టర్న్అవుట్ కలిగి ఉండాలని హితవు పలికారు. సాంకేతికతపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని వివరించారు. జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీఎస్ సోమవారం ఉదయం పరిగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులు, కేసుల్లో పురోగతి, కేసులను దర్యాప్తు చేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను ఆన్లైన్లో పొందుపరుస్తూ 5%ం% ఇంప్లిమెంట్ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా, ధైర్యం ఇచ్చేలా, ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలని, ఎటువంటి పిటిషన్లు పెండింగ్లో లేకుండా తక్షణవే పరిష్కరించాలని సూచించారు. ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో సమయపాలన తప్పకుండా పాటించాలని, వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగి ఉండాలి అని , విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఒక్కరూ తప్పకుండా వెళ్లి గ్రామ పెద్దలతో, యువకులతో కలిసి సమస్యలను తెలుసుకొని పై అధికారులు చేరవేస్తూ వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క పోలీసు సాంకేతికంగా పూర్తి అవగాహన కలిగి ఉండి అవసరమైన సమయంలో తగు రీతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, నూతన సాంకేతిక విషయాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని, రికార్డులను అప్లోడ్ చేస్తూ ఉండాలని తెలిపారు. అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించాలని వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని బ్లూ కోర్స్, పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వారు విజిబుల్ పోలీసింగ్ చేయాలని కంటిన్యూ పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోజురోజుకు కరోనా ఓమిక్రాన్ కేసులు పెరుగుతున్న వల్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కోవిడ్ నిబంధనలు పాటించని వారిపై విపత్తు నిర్వహణ క్రింద కేసు నమోదు చేయాలని తెలిపారు. గుట్కా, గంజాయి లాంటి నిషేధిత పదార్థాలు అమ్మకాలు, అక్రమ రవాణా నిరోధించడం, అక్రమ వ్యాపారులు చేసే వారి పైన కఠినంగా వ్యవహరించాలని అని అలాగే డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే తక్షణవే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ గారు సూచించారు. జిల్లా ఎస్పీ






కోటి రెడ్డి ఐపీఎస్ జాతీయ హైవే %చీఎ%.163 పైన చెంగోముల్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి కోడంగల్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ వరకు ఏర్పాటు చేసిన హైవే పైన ఎస్పీ పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, హైవే పైన ఏలాంటి వాహనాలను రోడ్డుపైన నిలుపకుండా చూడాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ఎక్కువగా విజిబుల్ గా కనిపించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాలని, హైవే పైన ఎక్కడైనా గుంతలు ఏర్పడిన, మలుపుల దగ్గర కంప చెట్లను తొలగింపు , రోడ్డుపైన సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎక్కడైనా యాక్సిడెంట్లు జరిగితే వెంటనే స్పందించి బాధితులను హాస్పిటల్స్ పంపించి హైవే పైన వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని పెట్రోలింగ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అదేవిదంగా పరిగి సర్కల్ ఆఫీసు ను కూడా పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్, పరిగి సిఐ. వెంకట రామయ్య, పరిగి ఎస్ఐ విట్టల్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన..

తల్లాడ, జనవరి17 (ప్రజాపాలన న్యూస్): అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మండలంలోని అన్నారుగూడెం తోపాటు పలు గ్రామాల్లో రైతుల వేసిన మిర్చి పంటకుచీడపీడలు, తామర పురుగుతో తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎన్ని మందులు పిచికారి చేసినప్పటికీ కూడా పంట చేతికి రాలేదని వాపోతున్నారు రైతులు అని అన్నారు. ప్రస్తుతం రైతులు ఎకరానికి లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పూర్తిగా పెట్టారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని నెపంతో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద విభిన్న వేషధారణతో ధర్నా చౌక్ లో ధర్నా చేసిన శాసనసభ్యులకు స్థానికంగా గ్రామాల్లో ఉండే ఈ రైతుల బాధలు కష్టాలు తెలియవా అని ప్రశ్నిస్తున్నాను. వర్షాల వల్ల రైతులు తీవ్ర నష్టాల్లో పడి ఏడుస్తూ ఉంటే, స్థానిక ప్రభుత్వ వ్యవసాయ అధికారులు ఎవరు కూడా రైతులను పట్టించు పోవడం లేదని అన్నారు, ఈ సంవత్సరంలో వరి పత్తి పూర్తిస్థాయిలో పంట నష్టం జరిగిందన్నారు ఆఖరుకు మిర్చి కూడా పూర్తిస్థాయిలో నష్టపోయిన టువంటి రైతుల పరిస్థితి ప్రభుత్వానికి తెలియడం లేదా అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని తాసిల్దార్ శ్రీలతకు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా నాయకులు తేజావత్ బాలాజీ నాయక్, ఓ బి సి మండల అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి గాదె కృష్ణారావు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు గొల్లమందల నరేష్, అన్నారుగూడెం గ్రామ రైతులు, ఇసన పల్లి కిసింది , మల్లీ డి రాములు ,దెబ్బల అప్పారావ్ గోడ్ల వెంకటి ,దానియేలు, పాల్గొన్నారు.





# గ్రామాలలో క్రీడాకారులను వెలికి తీయడం లో పాలక ప్రభుత్వాలు వైఫల్యం, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి: సిపిఎం పార్టీ డిమాండ్.....

ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడం లో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పాలక ప్రభుత్వాలను విమర్శించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా గత నాలుగు రోజుల నుండి భీమవరం గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. మండల స్థాయి కబడ్డీ పోటీలు తో పాటు గ్రామస్థాయిలో ముగ్గులు, చదరంగం, క్విజ్, పాటలు, తాడు గుంజుడు, చైర్స్, జూనియర్ కబడ్డీ వివిధ గ్రామ స్థాయి క్రీడలను నిర్వహించి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు




దివ్వెల వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపటం లో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. గ్రామీణ స్థాయిలో అనేక యువతీయువకులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రోత్సాహం కరువై క్రీడలలో రాణించలేక పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బడ్జెట్లో క్రీడలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు కు స్థలాలు కేటాయించి క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామం టీచర్లను కేటాయించి క్రీడాకారులకు ప్రోత్సాహం అందే విధంగా ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తదనంతరం మండల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి పొందిన బనిగండ్లపాడు గ్రామానికి చెందిన టీముకు పది వేల రూపాయలను చింతా వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం వారి కుమారులు అందించారు. రెండవ బహుమతిని పెగ ల్లపాడు గ్రామానికి చెందిన టీమ్ గెలుపొందగా ఎనిమిది వేల రూపాయలను సామినేని రామారావు జ్ఞాపకార్థం వారి సోదరులు అందించారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన క్రీడలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాల్లో రైతు సంఘం మండల కార్యదర్శి గొల్లపూడి కోటేశ్వరావు, మహిళా సంఘం మండల అధ్యక్షు రాలు గొల్లపూడి లక్ష్మి ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస రావు, నాయకులు అనుమోలు వెంకటేశ్వరావు, నల్లమోతు హనుమంతరావు, ఎర్రమల వెంకట నారాయణ రెడ్డి, గొల్లపూడి శ్రీ హరి నారాయణ, క్రీడాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 18, జనవరి 2022

## ఆ సిద్ధాంతాల అవసరం ఇప్పుడే ఎక్కువ!

శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ జరగబోవడం... రాష్ట్ర, దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకోనుంది. ప్రపంచ మేధావులను, ఆధ్యాత్మికవేత్తలను, పండితులను ఆలోచింపచేస్తుంది. పరంపరాగతమ్మైన భారతీయ తాత్విక చింతన గురించి మరొకసారి విశ్లేషణలు వెల్లివిరుస్తాయి. ఈ మధ్యన జీయర్‌స్వామి రాష్ట్రపతి, ప్రధానమంత్రులను కలసి విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానించడంతో ఈ కార్యక్రమం ఎప్పుడెప్పుడు జరుగుతుందా అని ఉత్కంఠ సర్వత్రా నెలకొన్నది. రామానుజాచార్యుల బోధనల అవసరం వేయి సంవత్సరాల క్రితం సమాజానికి ఎంత ఉండిందో... ఈ కాలానికి అంతకన్నా ఎక్కువ అవసరమైన పరిస్థితి ఏర్పడ్డది. వారు సశాస్త్రీయంగా బోధించిన సామాజిక సమరసా సిద్ధాంతం అన్ని వర్గాల, మతాలకు చెందిన వారికి శిరోధార్యం. ఆనాడు వారు తీసుకున్న భక్తి గమనము, ఎంతోమంది సాధు సంతులను, ప్రజలను, ముఖ్యంగా రామానంద ద్వారా కబీర్ దాస్‌లాంటి వాళ్లను ప్రభావితం చేసి దేశ సమగ్రతకు, సమైక్యతకు తోడ్పడ్డాయి. ఈ సంప్రదాయానికే చిన జీయర్‌స్వామి కొంత సుగం ధాన్ని, మరికొంత సువర్ణాన్ని పూసి సరళమైన భాషలో, స్పష్టమైన భావాలతో చేసిన ప్రసంగాలతో లక్షలమందిని ఆకర్షించారు. "నీ తల్లిని ప్రేమించు, ఇతరుల తల్లులను గౌరవించు" అన్న చిన్న పదాలు వర్గాలను, కులాలను, మతాలను కలిపి స్వామీజీ ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు బాట వేసి వేలమందికి విద్య, ఉపాధి పొందే అవకాశాలను కల్పిస్తున్నాయి. మరొకవ్మైపు స్వామి భక్తి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూ, సాంస్కృతిక జీవనంలో ఒక కొత్త దనాన్ని తెచ్చాయి. ఈ మధ్యన నిర్వహించిన ఒక సర్వేలో 27 శాతం భారతీయులు హిందువులలో అత్యధి కంగా 30 శాతం, సిక్కులలో 23 శాతం, ముస్లింలలో 18 శాతం మంది అంటరానితనాన్ని పాటిస్తున్నారని ఎన్‌సీఏఈఆర్ నివేదికలో చెప్పారు. వివిధ నివేదికలను పూర్తిగా లెక్కలోకి తీసుకోలేకున్నా... అంటరానితనం ఇంకా ఉన్నదనేది నిర్వివాదం. ఆది శంకరుడు, రామానుజుడు, బసవేశ్వరుడు, వివేకా నందుడు, నారాయణగురు, బ్రహ్మనాయుడు లాంటి వారెం దరో మన మనస్సులలో సుప్రతిష్ఠితులు. వీరందరూ కులాల, మతాల వివక్షలను నిర్ద్వంద్వంగా ఖండించారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని ఒకవైపు రాజ్యాంగం నిర్దేశించినా... పరువు హత్యలు సమాజానికి సవాలుగా మారాయి. ఈ మధ్యన సుప్రీం కోర్టు ఈ కులరక్కసిని అంతమొందించటానికి ఆదేశాలు జారీ చేసి, వాటి అమలుకు కార్యాచరణను రూపొందించింది. రాజస్థాన్ ప్రభుత్వమైతే మరణ శిక్షను విధిస్తూ చట్టం చేసింది. కానీ కొందరు మతాంతర వివాహమే మరణ శాసనమని భావిస్తూ బ్రతుకుతున్నారు, మరికొందరు మరణిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 'హిందూ' అన్నపదం, ఇటు రాజకీయాలలో, చట్టసభలల్లో, సమాజంలో కేంద్ర బిందువుగా మారుతున్నది. హిందూ అన్న పదం సాంస్కృ తిక భావన అని దాదాపు అన్ని వర్గాలు ఆలోచించే శుభ పరిణామాన్ని చూస్తున్నాం. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్, సాంస్కృతిక జాతీయవాదానికి అనుగుణంగానే 1956లో పెద్ద సంఖ్యలో అనుచరులతో కలసి బౌద్ధమతాన్ని స్వీకరించారు. హిందూ సమాజంలో అమానవీయంగా విలయతాండవం చేసిన అస్పృశ్యత వంటి రుగ్మత లకు నిరసనగా ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇతర మతాలకు మారవలసిందిగా ఎందరో ఆయనను ప్రలోభ పెట్టారు. అయితే ఈ మతాలకు మారడం అంటే భారతదేశ సంస్కృతి నుండి దూరం కావడమే అనే అద్భుత ప్రకటన చేశారు. దీనికి యావత్ భారతదేశం కృతజ్ఞతాపూర్వకంగా ఉండాల్సిందే. వివేకానందుడు 1898 జూన్ 10 నాడు తన మిత్రుడు మహమ్మద్ సర్ఫరాజ్ హుసేన్‌కు రాసిన లేఖను డిస్కవరీ ఆఫ్ ఇండియాలో జవహర్‌లాల్ నెహ్రూ ఉటంకించారు. ఎంతో విశ్లేషణాత్మకమైన ఉత్తరంలో మన మాతృభూమికి హిందూ, ముస్లిం అనే రెండు గొప్ప మతాల కూడలిలో... వేదాంతం బుద్ధి అయితే, ఇస్లాం శరీరం అని రాశారు. దీన్ని అర్థం చేసుకొని హిందువులు, ముస్లిములు ఐక్యంగా ఉండి మళ్ళీ ఈ దేశ ఉజ్జ్వల భవిష్యత్తును రాబోయే తరాలకు అందించాలని కోరారు. 1995 డిసెంబర్ 11న సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పులో హిందూ అన్న పదానికి సంబంధించిన అయోమయాన్ని తొలగించి స్పష్టమైన తీర్పునిచ్చింది. హిందూ, హిందుత్వ, హిందూయిజం అన్న పదాలకు నిర్దిష్టమయిన అర్థాన్ని చెప్పలేమని, అయితే ఆ పదం నుంచి భారతీయ సంస్కృతీ పరంపరను, వారసత్వ సంపదను వేరుచేసి సంకుచిత మతానికి పరిమితం చేయలేమని, అది ప్రజల జీవన విధానమని స్పష్టం చేసింది. హైదరాబాదులో ఒక సమావేశంలో సాంస్కృతిక జీవన విధానాన్ని సమర్థిస్తూ ఆర్చ్ బిషప్ ఎస్. అరుళప్ప 'జన్మతః నేను భారతీయుడిని. సంస్కృతిపరంగా నేను హిందువును. విశ్వాసం రీత్యా క్రైస్తవుడిని' అని హర్షధ్వానాల మధ్యన ప్రకటించారు. స్వామి వివేకానందునికి ఇష్టమైన సూక్తి "ఏకం సత్ విప్రాః బహుధా వదంతి". యువత వేగవంతంగా ముందుకు తీసుకుపోవలసిన స్ఫూర్తిని రామానుజాచార్యుల వారి విగ్రహావిష్కరణ ఇస్తుందని ఆశిద్దాం.

# ఆర్థిక వృద్ధిబాటలో అవరోధాలు



ఆర్థికవ్యవస్థపై కోవిడ్-19 మహమ్మారి థర్డ్ వేవ్ ప్రభావాన్ని ఎదుర్కోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెను సవాలుగా మారనుంది. కాంట్రాక్ట్ లేబర్‌ని ఎక్కువగా కొనసాగించే రంగాలు ఇప్పటికే ప్రమాదకర పరిస్థితుల్లో కూరుకుపోతున్నాయి. మరోవైపున నెలవారీ జీఎస్టీ రాబడులు గత ఆరునెలలుగా లక్ష కోట్ల రూపాయలకు పైనే వసూలు కావడం, విదేశీ మారక చెల్లింపు నిల్వలు రికార్డు స్థాయికి చేరుకోవడం, ఎగుమతులు పుంజుకోవడం వంటి అనేక సానుకూల ఆర్థిక సూచికలు ఈ 2022వ సంవత్సరంలో దేశాన్ని ముందుకు తీసుకుపోవచ్చు. అయితే ఈ సానుకూలతల మధ్యన కూడా కొనసాగుతున్న ఇతర ఆర్థిక దౌర్బల్యాలు మన అభివృద్ధి చక్రాన్ని వెనక్కు లాగే ప్రమాదముంది. నిరుద్యోగితా రేటు, పెరుగుతున్న చమురు ధరలు, ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు అనేవి... ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ ప్రయత్నాలకు గండి కొట్టే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో మన ఆర్థిక వ్యవస్థ వరుస సవాళ్లను ఎదుర్కొంటుందనడంలో సందేహమే లేదు. మహమ్మారి కారణంగా ఉత్పన్నమైన ఆర్థిక మాంద్యం నుంచి దేశం బయట పడుతున్నట్లు కనిపిస్తుండగా, ఆర్థిక వ్యవస్థకు తొలి సవాలు ఇప్పటికే ఎదురవడం చూస్తున్నాం. దేశం కోలుకుంటున్న ప్రక్రియను శక్తిమంతంగా అడ్డు కునేలా కొత్త కోవిడ్ వేరియంట్ ఒమిక్రాన్ దూసుకొచ్చింది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకుంటున్న పరిస్థితులు తగ్గుముఖం పట్టి, దాని పునరుద్ధరణ ప్రక్రియ అసమాన స్థితిలోకి వెళు తుండటం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. అయితే కొత్త వేరియంట్ లక్షణాలు ప్రమాదకరం కాదనీ, గతంలోని డెల్టా రకంతో పోలిస్తే ఒమిక్రాన్ దశలో ఆసుపత్రుల పాలయ్యేవారి సంఖ్య, మర ణాల సంఖ్య తక్కువగా ఉంటుందనీ నిపుణులు హామీ ఇస్తున్నారు. కానీ చాలామంది ప్రజలతోపాటు ప్రత్యేకించి ఆరోగ్య సిబ్బంది కూడా ఒమిక్రాన్ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున, వైద్య మౌలిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదముంది. దేశవ్యాప్తంగా సెలవుల్లో అసంఖ్యాకంగా ప్రజలు మార్కెట్లకు పోటెత్తుతుండడం చూస్తున్నప్పుడు ఆందోళన కలుగకమానదు. కోవిడ్-19 మహమ్మారి థర్డ్ వేవ్ రూపంలో ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, మున్ముందు ఇది తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థపై దాని తక్షణ ప్రభావాన్ని ఎదుర్కోవడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ 2022వ సంవత్సరంలో కీలక సవాలుగా మార నుంది. థర్డ్ వేవ్ ఇప్పటికే తొలి దెబ్బ తీసింది. లక్షలాది మంది ఉద్యో గులను నియమించుకునే రెస్టారెంట్, హోటల్ పరిశ్రమ మరో సారి తిరోగమన బాట పట్టాల్సి ఉంటుంది. కరోనా మహమ్మారి పూర్వ స్థాయిని ఇప్పుడిప్పుడే అందుకుంటున్న విమానయాన రంగం మళ్లీ టేకాఫ్‌కు నోచుకోని పరిస్థితిని ఎదుర్కొంటోంది. నియత, అనియత రంగంలో విస్తృతంగా ఉంటున్న ఆతిథ్య రంగం స్పష్టంగా నిరాశా జనకమైన భవిష్యత్తును ఎదుర్కొంటోంది. 2020 మార్చి నెల నుంచి మహమ్మారి ధాటికి బాగా పెరిగి పోయిన నిరుద్యోగ సమస్య మళ్లీ సమాజాన్ని అతలాకుతలం చేయ నుంది. కోవిడ్ వైరస్ దాడి చేయకముందే చాలా రంగాల్లో ఉపాధి అవకాశాలు నిరాశను కలిగించే స్థాయికి చేరుకున్నాయి. అప్పట్లో లాక్ డౌన్ తర్వాత ఇది తీవ్ర సంక్షోభంగా మారిపోయింది. గత ఏడాది డిసెంబర్ నాటికి దేశంలో నిరుద్యోగ రేటు నాలుగు నెలల్లో అత్యధిక స్థాయికి, అంటే 7.9 శాతానికి పెరిగిందని భారత ఆర్థికరంగా పర్య వేక్షణా కేంద్రం (సీఎమ్ఐఈ) తాజా డేటా పేర్కొంది. ఇంత సంక్షోభ సమయంలోనూ ఆశలు రేపే విషయం ఏమిటంటే, ఉపాధి కల్పనకు సంబంధించి పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలు మెరుగ్గా కొనసాగాయి. అయితే చాలామంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ఉపాధి పథకాలపైనే ఆధారపడటంతో గ్రామీణ ఉపాధి రంగంలో నాణ్యత పేలవ స్థాయిలోనే కొనసాగింది. మరో మాటలో చెప్పాలంటే పట్టణ ప్రాంతాల్లో మెరుగైన ఉపాధి అవ కాశాలు తగ్గి పోతుండగా, అనిపుణ రంగంలో ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని సీఎమ్ఐఈ డేటా చెబుతోంది. చేదు వాస్తవం ఏమిటంటే దేశంలోని ఉపాధి అవకాశాల్లో అత్యధిక భాగం అసంఘటిత రంగంలో ఉండటమే! 2020వ సంవ త్సరంలో లాక్ డౌన్ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోని తమ స్వస్థలాలకు వెళ్లిపోయిన వలస కార్మికుల్లో చాలామంది, పట్టణ ప్రాంతాల్లో పని చేయడానికి తిరిగి రాలేదు. సెకండ్ వేవ్ మొదలైనప్పటి నుంచి ఆయా సంస్థలు సిబ్బందిని నియమించుకునే విషయమై ఊగిసలాడుతున్నం దున తగినంతమంది కార్మికులు అందుబాటులో లేకుండా పోయారు. కరోనా మహమ్మారి సమయాల్లో కంటే పరిస్థి తులు ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని, పలు ఆర్థిక సూచికలను ప్రస్తావిస్తూ పేర్కొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉపాధి అవకాశాల గురించి మాత్రం ప్రస్తావించలేదు. వాస్తవానికి, నిరుద్యోగితా స్థాయులను గణనీయంగా తగ్గించనంతవరకు, సామాజిక నిచ్చెన చివరి మెట్లపై నిలుచున్న వారిని ఉపాధి రాహిత్యం వెంటాడుతూనే ఉంటుందని గ్రహించాలి. అంతర్జాతీయ చమురు ధరల పెంపుదల ఎంతో ఆందోళనను కలిగిస్తోంది. బెంచ్ మార్క్ అయిన బ్రెంట్ ముడి చమురు గత అక్టోబర్‌లో బ్యారెల్‌కు 86 డాలర్ల మేరకు పెరిగి ఆర్థిక వ్యవస్థకు చుక్కలు చూపించింది. చమురు వినియోగంలో 80 శాతం వరకు దిగు మతులపైనే మన దేశం ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. ఒమి క్రాన్ భయాల కారణంగా చమురు ధర కాస్త తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ సంకేతాలు చూపుతోంది. ఒమిక్రాన్ వేరియంట్ లక్షణాలు ప్రస్తుతానికి ప్రమాదకరంగా కనిపించనప్పటికీ వైరస్ బారిన పడు తున్న వారి సంఖ్య పెరిగి పోతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఇది తక్షణం విచ్ఛిన్నపరచకపోవచ్చు కానీ చమురు ధరలు మాత్రం మళ్లీ పెరిగే అవకాశం ఉంది. ఇటీవలి నెలల్లో అధికంగా పెరిగిన చమురు ధరలు దేశ కరెంట్ అకౌంట్‌ను తీవ్రంగా ప్రభావితం చేశాయి. గత జూలై నుంచి సెప్టెంబర్ వరకు రెండో త్రైమాసికంలో ఇది మిగులు నుంచి లోటుకు దారితీసింది. అంతకు ముందటి త్రైమాసికంలో మన వాణిజ్య లోటు 30.7 బిలియన్ డాలర్ల నుంచి 44.4 బిలియన్ డాలర్లకు పెరగడమే దీనికి కారణం. ఇలా లోటు పెరగడం అనేది తక్షణం ప్రమాదకరం కాకపోవచ్చు. ఎందుకంటే చమురేతర దిగుమతుల పెరుగుదల కారణంగా ఆర్థిక వ్యవస్థ కాస్త ఉత్తేజితమైంది. అయితే చమురు దిగుమతుల వ్యయంలో పెరుగుదల కొనసాగుతుండటం సమస్యా త్మకమే అవుతుంది. ప్రత్యేకించి వ్యాక్సినేషన్లు, మౌలిక సౌకర్యాల కల్పనలో, గ్రామీణ ఉపాధి పథకాల్లో పెట్టుబడులు వంటి కీలక రంగాలకు ప్రభుత్వ ఆదాయాన్ని కేటాయించాల్సి ఉన్న సమయంలో... చమురు దిగుమతుల వ్యయం పెరగడం దేశానికి క్షేమకరం కాదు. వినియోగదారీ ధరల సూచీ పైపైకి ఎగబాకుతున్నందున, ప్రపంచ చమురు ధరలు పెరుగుతున్న వేళ ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు మరింతగా ఎక్కువవుతాయి. మన విధాన నిర్ణేతలు పరిష్కరించాల్సిన మరొక పెను సవాలు ద్రవ్యోల్బణమే. అంతర్జాతీయ చమురు మార్కెట్లు ఇప్పటికీ అస్థిరంగా ఉంటున్నందున చమురు ధరల పెంపుదల వల్ల మరింతగా పెరగనున్న ధరలను నిర్వహించడం కష్టమే. ద్రవ్యోల్బణానికీ, వృద్ధిని ప్రోత్సహించడానికీ మధ్య సమ తౌల్యం సాధించాల్సిన అవసరం రిజర్వ్ బ్యాంక్‌ను అనిశ్చితిలోకి నెడు తోంది. అనేక దేశాల్లో బ్యాంకులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొం టున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ద్రవ్యోల్బణం ఇప్పుడు కనీవినీ ఎరుగని స్థాయులకు చేరడం గమనార్హం. దీనివల్ల సరళీకృత ద్రవ్య విధానాలు అంపశయ్య ఎక్కే పరిస్థితి ఉంటుంది. అయితే 2022లో కొన్ని సానుకూల ఆర్థిక సూచికలు దేశాన్ని ముందుకు తీసుకు పోయే సూచనలు కనబడుతున్నాయి. నెలవారీ జీఎస్టీ రాబడులు గత ఆరునెలలుగా ప్రతినెలా లక్ష కోట్ల రూపాయలకు పైనే వసూలవుతున్నాయి. పైగా మన విదేశీ మారక చెల్లింపు నిల్వలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత ఆరునెలల్లో పదివేల అంకుర సంస్థల ఆవిర్భావంతో దేశీయ ఎగుమతులు బాగా పుంజు కున్నాయి. అదే సమయంలో... ఇన్ని సానుకూలతల మధ్యన కూడా కొనసాగుతున్న ఇతర ఆర్థిక దౌర్బల్యాలు మన అభివృద్ధి చక్రాన్ని వెనక్కు లాగే ప్రమాదముంది. కాంట్రాక్ట్ లేబర్‌ను ఎక్కువగా కొనసా గించే విభాగాల్లో మందకొడితనానికి కారణమవుతున్న నిరుద్యోగితా రేటు, పెరుగుతున్న చమురు ధరలు, ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు అనేవి... ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ ప్రయత్నాలకు, ప్రజారాశుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి గండి కొడతాయి. కాబట్టి అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జొకోవిచ్ లడాయి

కరోనా అనంతర ప్రపంచంలో దేశాల మధ్య తలెత్తగల విభేదాల గురించి నిపుణులు కొన్నాళ్లక్రితం చేసిన హెచ్చరికలు నిజమయ్యాయి. టెన్నిస్ చాంపియన్ జొకోవిచ్ వ్యవహారం ఆ విభేదాలను బయటపెట్టింది. ఈ నెల మొదట్లో ఆస్ట్రేలియా ఓపెన్‌లో పాల్గొనేందుకు వచ్చిన జొకోవిచ్‌ను ఆ దేశ సరిహద్దు భద్రతా దళం అడ్డగించింది. అతని వీసా రద్దయినట్టు ప్రకటించి, వెనక్కు పంపించేందుకు ప్రయత్నించింది. దానికి ముందు బోలెడు ప్రశ్నలతో వేధించింది. దీన్ని అక్కడి న్యాయస్థానం ఈ నెల 10న తోసిపుచ్చి జొకోవిచ్‌ను అనుమతించింది. కానీ ఆస్ట్రేలియా ప్రభుత్వం శుక్రవారం మరోసారి వీసాను రద్దు చేసింది. మూడేళ్ల నిషేధం విధించేందుకు సిద్ధపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంపై జొకోవిచ్ అభిమానులతోపాటు అతని మాతృదేశమైన సెర్బియా కూడా తీవ్రంగానే స్పందించడం గమనించదగ్గ అంశం. జొకోవిచ్ ఇప్పటికి తొమ్మిదిసార్లు ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ గెల్చుకున్నాడు. పదోసారి సైతం సొంతం చేసుకొనేందుకు తగిన అనుమతులతోనే అడుగుపెట్టాడు. ఇతర టెన్నిస్ దిగ్గజాలైన నాడల్, రోజర్ ఫెదరర్‌లకు భిన్నంగా మైదానంలోనూ, వెలుపలా తన దురుసు ప్రవర్తనతో జొకోవిచ్ పలుమార్లు విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ కరోనా వ్యాక్సిన్ విష యంలో అతని అభిప్రాయాలు ఎక్కువమందికి మింగుడుపడనివి. అవి ఎందుకూ పనికిరావనీ, పైపెచ్చు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయనీ అతని నిశ్చితాభిప్రాయం. సైన్సును కూడా జొకోవిచ్ కొట్టిపారేస్తాడు. అయితే ప్రస్తుత వివాదం వ్యాక్సిన్‌పై కాదు. ఈమధ్యే కోవిడ్ వచ్చి తగ్గిందని, కనుక వ్యాక్సిన్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటున్నాడు. కానీ కోవిడ్ వచ్చిందని చెబుతున్న తేదీల్లో అతను వివిధ కార్యక్రమాల్లో మాస్క్ సైతం లేకుండా పాల్గొన్నట్టు చూపే వీడియోలున్నాయి. వ్యాక్సిన్‌ల విషయంలో వ్యతిరేకత ప్రదర్శించేవారు ప్రపంచవ్యాప్తంగా గణనీయంగానే ఉన్నారు. కానీ జొకోవిచ్ లాంటి సెలబ్రిటీ ఆ మాట అంటే దానికుండే ప్రభావం వేరు. నిజానికి వ్యాక్సిన్ల పని తీరుపై శాస్త్రవేత్తల అంచనాలకూ, వాస్తవ పరిస్థితులకూ పొంతన లేని స్థితి ఉండటం ఎవరూ కాదనలేనిది. వైరస్ కారణంగా తలెత్తే వ్యాధులను ఎదుర్కొనే క్రమంలో ఇది వింతేమీ కాదు. కొరకరాని కొయ్యలాంటి కరోనా సంపూర్ణంగా అర్థం కావడానికి, దాన్ని పూర్తి స్థాయిలో అదుపు చేయడానికి మరికొంత సమయం పట్టినా ఆశ్చర్యంలేదు. మొత్తం జనాభాకు రెండు డోస్‌ల వ్యాక్సిన్‌లతోపాటు బూస్టర్ డోస్ కూడా అందించిన ఇజ్రాయెల్ వంటి దేశాలను ఈ మహమ్మారి పోకడ అయోమయంలోకి నెట్టింది. తాజాగా ఒమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో అక్కడి జనాభాకు నాలుగో డోస్ కూడా ఇవ్వకతప్పడం లేదు. బూస్టర్ డోస్ సైతం వేయించుకున్నవారిని మాత్రమే అనుమతించిన ప్రదేశాల్లో కూడా ఒమిక్రాన్ వ్యాప్తి చెందుతున్నట్టు పలు దేశాల్లో గుర్తిం చారు. అందుకే మనతోపాటు అనేక దేశాలూ పౌరులకు మరోసారి వ్యాక్సిన్లు ఇచ్చే పనిలో పడ్డాయి. అయితే జొకోవిచ్ వ్యవహారం పూర్తిగా వ్యాక్సిన్‌కు సంబంధించిందేనా, కాదా అనే అంశంలో ఎవరి అభిప్రాయాలు వారికున్నాయి. వచ్చే మే నెలలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్ కావాలని దీన్నొక సమస్యగా మార్చారన్న ఆరోపణలున్నాయి. ఆ సమయానికల్లా ఒమిక్రాన్ కేసుల సంఖ్య పెరిగితే, జొకోవిచ్ విషయంలో కఠినంగా ఉన్న తనకు అది లాభిస్తుందన్న అభిప్రాయం ఉందంటున్నారు. కరోనా నియంత్రణకు అనుసరించే విధానాలు ప్రపంచమంతటా ఒకే మాదిరి లేవు. అలాంటి ప్రొటోకాల్ అవసరమని అనేక దేశాలు చాన్నాళ్లుగా కోరుతున్నాయి. అయినా పట్టించుకునేవారు లేరు. ఆస్ట్రేలియా ప్రస్తుత వీసా నిబంధనలు అత్యంత కఠినంగా ఉంటాయి. తన పౌరులతోపాటు విదేశాలనుంచి వచ్చేవారి విషయంలోనూ ఆస్ట్రేలియా చాలా నిర్దయగా ఉంటుందన్న పేరుంది. అక్కడ వివిధ రాష్ట్రాల మధ్య కూడా వ్యత్యాసాలున్నాయి. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో అడుగుపెట్టినవారు పశ్చిమ ఆస్ట్రేలియాకు లేదా విక్టోరియాకు వెళ్లాలనుకుంటే మధ్యలో ప్రతి రాష్ట్రంలోనూ క్వారంటైన్ పాటించక తప్పదు. ఇలా పాటిస్తూ గమ్యస్థానం చేరాలంటే ఒకటి రెండు నెలలు పడుతుంది. విదేశీయుల సంగతలా ఉంచి వేరే దేశాల్లో చిక్కుబడిన పౌరులు స్వదేశం రావడానికి కూడా అవకాశంలేని స్థితి ఏర్పడింది. అలాగని క్వారంటైన్ కేంద్రాలు సక్రమంగా ఉంటున్నాయన్న నమ్మకం లేదు. మెల్‌బోర్న్‌లోని ఒక క్వారంటైన్ కేంద్రం దేశంలో కరోనా రెండో దశ వ్యాప్తికి ప్రధాన కారణమైందని తేల్చారు. ఇప్పుడు జొకోవిచ్‌ను ఆ కేంద్రంలోనే ఉంచారు. తమ పౌరులు సురక్షితంగా ఉండాలని, అందుకు అనువుగా విదేశీయులను నియంత్రించాలని ఆస్ట్రేలియా భావిస్తే తప్పుబట్టాల్సిన అవసరం లేదు. కానీ ప్రపంచీకరణ తర్వాత దేశాలమధ్య రాకపోకలు పెరిగిన వర్తమానంలో ఇది అంత సులభమేమీ కాదు. ఆ మాదిరి ఆంక్షలు దేశాల మధ్య అపోహలకూ, అపార్థాలకూ దారితీస్తాయి. అవి ముదిరి వైరంగా కూడా మారొచ్చు.

## వికారాబాద్ రైల్వే స్టేషన్ కు రెండు లిఫ్టులు మంజూరు: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : వికారాబాద్ రైల్వే స్టేషన్ కు రెండు లిఫ్ట్ లు మంజూరు అయ్యాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వికారాబాద్ రైల్వే స్టేషన్ కు సందర్శన నిమిత్తం సౌత్ సెంట్రల్ జిఎం వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ రైల్వే స్టేషన్ కు లిఫ్ట్ మరియు ఎస్కలేటర్ల ఆవశ్యకత ఉందని దరఖాస్తు చేశామని గుర్తు చేశారు. అందులో భాగంగా ఎన్ఎస్ జి 5 క్యాటగిరి స్టేషన్ అనుసరించి రెండు లిఫ్టుల ను మాత్రమే మంజూరు చేశారని స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్ నిర్మాణానికి 25 వేల అడుగుల స్థలం ఉండాలని చెప్పారు. కానీ వికారాబాద్ రైల్వే స్టేషన్ లో 18,900 అడుగుల స్థలం ఉన్నందున ఎస్కలేటర్ నిర్మాణం సాధ్యం కాదని ఎస్కలేటర్ నిర్మాణం మంజూరు చేయలేదని వివరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి రంగారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 21 న జిల్లా హార్టికల్చర్ ఆఫీస్ ముట్టడిని రైతులు జయప్రదం చేయండి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు**



బోనకల్, జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: తామర వైరస్ ప్రభావం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనవరి 21 న ఖమ్మం జిల్లా హార్టికల్చర్ ఆఫీస్ వద్ద జరిగే రైతు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం లో రైతు సంఘాల ఆధ్వర్యంలో మిర్చి రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు దొండ్డపాటి రమేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మరీదు నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయివున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని, కేంద్ర, రాష్ట్ర శాస్త్రవేత్తల బృందాలు మిర్చి తోటలను పరిశీలించి విదేశీ కీటకాలు ప్రభావం తో మిర్చి పంట పూర్తిగా నష్టం జరిగిందని నివేదికలు ప్రభుత్వం కు అందజేసిన నష్టపరిహారం పై ప్రకటన చేయడం లేదని మిర్చి నష్టం పకృతి విపత్తు గా నిర్ణయించి నష్టపరిహారం చెల్లించాలని, జనవరి 21 న ఖమ్మం జిల్లా హార్టికల్చర్ ఆఫీస్ వద్ద జరిగే రైతు ధర్నా కు రైతులు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఆవుల వెంకటేశ్వరరావు,వాసిరెడ్డి ప్రసాద్, కిలారు తిరపతయ్య, తమ్మిసెట్టి వెంకటేశ్వరరావు, అర్జున్ రావు, రామారావు, గ్రామ సర్పంచ్ నన్నక లక్ష్మి, ఉప సర్పంచ్ గుడ్దూరు ఉమా, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ డోస్ వ్యాక్సినేషన్ లక్ష్యం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : రెండవ డోస్ వాక్సినేషన్ డ్యూ డేట్ పూర్తి అయిన వారిని సబ్ - సెంటర్ల వారిగా గుర్తించి రెండు రోజులలో వంద శాంతం లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వైద్య అధికారులతో కోవిడ్ వాక్సినేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ డోస్ కు అర్హులైన 68,161 మందిని సబ్ - సెంటర్ల వారిగా ఏఎన్ఎమ్, ఆశా, సూపర్వైజర్ల సహకారంతో ఇంటింటికి తిరిగి వారిని గుర్తించి వంద శాంతం వాక్సినేషన్ రెండు రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొదటి డోస్ 103 శాంతం, రెండవ డోస్ 51 శాంతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలియజేసినారు. రెండవ డోస్ డ్యూ డేట్ క్రాస్ అయిన వారిని గుర్తించి వాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు.జిల్లాలో 15 నుండి 17 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు నేటి వరకు 31 శాంతం వాక్సినేషన్ చేయడం జరిగిందన్నారు. 4,370 మంది హెల్త్ వర్కర్లలో 1363 మందికి, 5796 ఫ్రంట్ లైన్ వర్కర్లలో 423 మందికి వాక్సినేషన్ చేసినట్లు, 60 సంవత్సరాలు దాటిన 60,860 మందిలో 379 మందికి వాక్సినేషన్ చేసినట్లు కలెక్టర్ తెలియజేసినారు. మిగిలిన లక్ష్యాలను రెండు రోజులలో పూర్తి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. హోమ్ ఐసోలేషన్ కిట్స్, ఆర్ ఏటి కిట్స్ లను అన్ని సబ్ - సెంటర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి తుకారం, ఉప వైద్య అధికారులు జీవరాజ్, ధరణి కుమార్లు, వైద్య అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ బార్లు కి, సినిమా థియేటర్లు లో లేని కరోనా.. విద్యాసంస్థలు నడిపితే వస్తుందా



మధిర జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగ పేరుతో సెలవులను ప్రకటించి, ఆ సెలవులను కరోనా పేరుతో పొడిగించడం పేద, బడుగు,బలహీన, వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమేనని, ఇప్పటికే గత 22 నెలలుగా కరోన మూలంగా విధించిన లాక్ డౌన్తో విద్యార్థులకు తీరని నష్టం జరిగిందని, తిరిగి ఇప్పుడు సెలవులు పొడిగిస్తే మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని, వెంటనే విద్యాసంస్థలను ప్రారంభించాలని, లిలిఅఖిల భారత విద్యార్థి సమైక్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా లిఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్లి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కరోన పేరుతో విద్యాసంస్థలను మూసివేయడం విడ్డూరంగా ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వేలాదిమందితో నిర్వహించే సభలకు, రాజకీయ సభలకు, సినిమాహాళ్ల కు, హెూటల్, రెస్టారెంట్, బార్ షాపులలో గుంపులు గుంపులు జనం సంచరిస్తున్నా రాని కరోన విద్యా సంస్థలకు వస్తుందని ప్రభుత్వం ప్రకటించడం అవివేకమని అన్నారు,సెలవు ప్రకటించడం మూలంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు జరుగుతుంది తప్ప,పేద విద్యార్థులకు న్యాయం జరగదని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల అడుగులకు మడుగులు ఒత్తుతూ ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు మండిపడ్డారు. ప్రభుత్వం విద్యారంగానికి పాడే కట్టి, కార్పొరేట్ విద్యాసంస్థలను పల్లకిలో మోస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే కరోన నిబంధనలు పాటిస్తూ, తగు జాగ్రత్తా చర్యలు తీసుకుంటూ, విద్యా సంస్థలను నడపాలని, పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికీ ప్రభుత్వమే రెగ్యులర్ గా ఉచితంగా శానిటైజర్, మాస్కులు పంపిణీ చేసి విద్యా సంస్థలను నడపాలని కోరారు. విద్యా సంస్థలలో ప్రతిరోజు పరిశుభ్రత పాటించాలని, తరగతి గదులను శానిటైజర్ చేయాలని, ప్రభుత్వానికి సూచించారు, ప్రభుత్వం విద్యాసంస్థల సెలవులు పొడిగింపు ఉపసంహరించుకొని తిరిగి ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మదుపల్లి లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## యువతలో ఐకమత్యం పెంపొందడానికి క్రీడలు దోహదం : మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 17ప్రజాపాలన ప్రతినిధి :యువతలో ఐకమత్యం పెంపొందడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తులేకలాన్ గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు ఘనంగా ముగిసాయి. 14 జట్లు పాల్గొన్న ఈ టౌర్నమెంటులో విజేతలుగా నిలిచిన అంబేద్కర్ యూత్ జట్టుకు , రన్నరప్ గా నిలిచిన బీరప్ప యూత్ జట్లకు ట్రోఫీలతోపాటు , నగదు బహుమతులను జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బూడిద రాంరెడ్డితో కలిసి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలవైపు మళ్లకుండా యువత క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడానికి మాత్రమే కాకుండా మనిషిలో నూతనోత్తేజాన్ని నింపుతాయని చెప్పారు. గ్రామీణ క్రీడలపట్ల కూడా యువతరం ఆసక్తి పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్ష , కార్యదర్శులు మక్కపెల్లి రాజు , పంబలి నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల %=ా% పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , గ్రామ సర్పంచ్ చిలుకల యాదగిరి , ఎంపిటిసి నాగటి నాగమణిభాస్కర్ , ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి , సొసైటీ ఉపాధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి , కార్యదర్శి మక్కపెల్లి జగదీశ్ , యూత్ నాయకులు రమేష్ గౌడ్ , ఆంజనేయులు , నర్సింహ్మా , రమేష్ , అచ్చున కృష్ణ , శ్రీకాంత్ , కొర్వి శివ , ప్రవీణ్ , కిరణ్ , గణేష్ , ఈసరి మహేందర్ , అచ్చున రవి , సురేష్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలను ద్వంసం చేయటం సరైన పద్ధతి కాదు



ఇబ్రహీంపట్నం జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ సూర్యాపేట్ జిల్లాలో తరుచుగా వైయస్సార్ విగ్రహాలపై దాడి చేసి ద్వంసం చేస్తున్న దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైయస్ షర్మిల కు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తట్టికోలేక కొంత మంది రాజకీయ నాయకులు కావాలని పని కట్టుకొని వైయస్ విగ్రహాలపై దాడి చేసి వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులను ఆందోళనకు గురి చేయాలని కుట్ర చేస్తున్నారు అన్నారు విగ్రహాల పై దాడి పిరికి పందలే చేస్తారు తప్ప నిజ మైన రాజకీయ నాయకులు ఇలాంటి దాడులకు పలు పాడాడు అన్నారు దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలాంటి దాడులు చేయించటం సిగ్గు చేటు తెలంగాణ రాష్ట్రం లో వైయస్సార్ ని అభిమానించే నాయకులు ప్రతి పార్టీలో ఉన్నారు వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా పాలన చేసిన సమయంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఒక దేవుడిలా నిలిచి పోయిన మహా నాయకుడు వైయస్ రాజా శేఖర రెడ్డి అలాంటి వ్యక్తి విగ్రహాలను ద్వంసం చేయటం మహా దారుణం ఈ దాడిని త్రివంగా ఖండిస్తున్నాం వైయస్సార్ విగ్రహాలపై దాడులు చేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో ఉన్న వైయస్సార్ ముద్ర చేరుప లేరు అన్నారు ఇలాంటి దాడులకు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు ఎవ్వరు బయ పడరు మళ్ళీ ఎక్కడైనా వైయస్సార్ విగ్రహాలపై దాడి జరిగితే దాడికి ప్రతి దాడి చేయటానికి వైయస్సార్ అభిమానులు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు సిద్ధంగా ఉంటారు అని హెచ్చరిస్తున్నాం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల పై దాడి చేసి ద్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా సరే పట్టుకుని కఠినంగా శిక్షించాలి మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా విగ్రహాలు ఉన్న చోట సి సి కెమెరాలు ఏర్పటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీల కు వైద్య పరీక్షలు



ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: గురువారం నాడు బనిగండ్లపాడు ఎస్సీ కాలనీ నందు గల అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలను పరీక్షించి టాబ్లెట్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించే కిట్లను వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ప్రభుత్వం వారు అందించే ప్రయోజనాలు పొందాలని,102,108 సర్వీసులను వినియోగించుకోవాలని సుఖ ప్రసవాన్ని పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం రత్నమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మాటూర్ హైస్కూల్ కి జిరాక్స్ మిషన్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపిన యంఇఓ వై.ప్రభాకర్



మధిర జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం లోని మాటూర్ ఉన్నత పాఠశాల 2011-12 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థుల అవసరార్థం జిరాక్స్ మిషన్ ను మధిర మండల విద్యాశాఖాధికారి శ్రీ వై ప్రభాకర్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు వారికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో యంఇఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు చక్కని చదువు అందించిన పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పించడం కోసం ముందుకు రావడం గొప్ప విషయంగా పేర్కొంటూ అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు వై పద్మావతి, బుసా కోటేశ్వరరావులతో పాటు సంక్రాంతి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరాచారి, మనోరమ,వాణి,సుగ్గల రామకృష్ణారావు, చెడే సతీష్, నాగమణి, సమతలతో పాటు 2011-12 పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు తగ్గించాలి

**వికారాబాద్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 17 జనవరి ప్రజా పాలన : మిషన్ కాకతీయ పథకం కారణంగా పంట సాగు విస్తీర్ణం పెరిగిందని వికారాబాద్ పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రైతు శ్రేయోభిలాషి రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ రైతే రాజుగా చూడాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల పక్షపాతిగా అహర్నిశలు ఆలోచించడం వలన పంట సాగు విస్తీర్ణం పెరిగిందని స్పష్టం చేశారు. మిషన్ కాకతీయ తో గోల్డ్ చెరువులు కుంటలు భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో పంట విస్తీర్ణం పెరిగిందని వివరించారు పంటలకు కావలసిన నాణ్యమైన ఎరువులు తక్కువ ధరకు లభిస్తే రైతులు సంతోషిస్తారని గుర్తు చేశారు ఎరువుల ధరలు పెరగడం వలన రైతులు ఆందోళన చెంది మానసిక వేదనకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్ మాట్లాడుతూ రైతు బంధు 50 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు దేశంలో లో ఏ రాష్ట్రంలో లేని రైతుబంధు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు గత ఏడు సంవత్సరాల పాలన కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శ రూపాంతరం చెందారని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి మాజీ చైర్మన్ ముత్తహర్ షరీఫ్ మంచన్పల్లి సురేష్ శ్రీనివాస్ గౌడ్ గాండ్ల మల్లికార్జున్ కడియాల వేణుగోపాల్ ముదిరాజ్ మాలె లక్ష్మణ్ చందర్ నాయక్ రామస్వామి అశోక్ ఆలూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మధిర శివాలయం శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు వేలం పాటలు



మధిర: జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి మధిరలో మృత్యుం జయ స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజున వేలంపాట కార్యక్రమం జరిగింది ఈ వేలం పాట కార్యక్రమంలో జెయింట్ వీల్ పాట 13 లక్షల 85 వేల రూపాయలకు చల్ల హేమంత్ రెడ్డి పాటను దక్కించుకున్నారు అలాగే కొబ్బరికాయల పాట మరియు బుక్లెట్ పాట 32వేల 500 రూపాయలకు మందడపు రామకృష్ణ దక్కించుకున్నారు ఆలయ కమిటీ ఈ సందర్భంగామాట్లాడుతూమహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగే శివాలయం బ్రహ్మోత్సవాలు వేలంపాట లో భాగంగా ఈరోజు ఉదయం వేలం పాటలు జరిగాయి అనంతరం ప్రతి సంవత్సరంలాగే శివాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని కరోనా సందర్భంగా ప్రజల సహకారంతో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది ఈ కార్యక్రమంలో మృత్యుంజయస్వామి దేవాలయ అధ్యక్షుడు వంకాయలపాటి నాగేశ్వరరావు మరియు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఆర్ సమత,ఈ ఓ పాకాల రమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్లో ధాన్యం కొనుగోలు వివరాల నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, జనవరి 17, ప్రజాపాలన :జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బందితో ధాన్యం కొనుగోలు, ట్యాబ్ ఎంట్రీ, సి.ఎం.ఆర్. డెలివరీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, ధాన్యం సంబంధిత పూర్తి వివరాలు ట్యాబ్లలో త్వరగా నమోదు చేసి లబ్ధిదారుల ఖాతాలలో ధాన్యం కొనుగోలు సంబంధిత నగదు జమ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రోజు 435 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.లకు తగ్గకుండా రైస్ మిల్లర్ల వద్ద నుండి తీసుకొనేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పలు అభివృద్ధి పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి- ప్రజా పాలన : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగుడా లోని హరిజన బస్తీ, రజక బస్తి, తెనుగు బస్తి మరియు పుకెట్ నగర్ కాలనీ లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ , జలమండలి అధికారుల తో కలిసి పాదయాత్ర చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్బం మాట్లాడుతూ.. నానక్ రాంగుడా లో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పర్యటించడం జరిగినది , కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తామని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు ఎయిర్ టెక్ మిషన్ ద్వారా పూడికను తొలగించడం జరిగినది అని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలని , మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు . మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని , తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు . కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను వరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు సోమవారం రోజు కాలనీ లో పాదయాత్ర చేపట్టడం జరిగినది అని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళు _న్నామని, సంతులిత , సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా మని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. కాలనీలలో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగినది. అదేవిధంగా కాలనీలో నెలకొన్న



డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని మరియు . ముఖ్యంగా డ్రైనేజి, మంచి నీరు , రోడ్లు , వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగింది అని. సమస్యలపై ప్రభుత్వ విప్ గాంధీ సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు., మెరుగైన జీవన ప్రమాణాలకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియ చేసారు అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ లో నానక్ రాం గూడ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణ వేణి , జలమండలి %+వీ% రాజశేఖర్ , %ఱ+వీ% నారాయణ, స్ట్రీట్ లైట్ %ఱజు% కిషన్ మరియు తెరాస నాయకులు రాగం జంగయ్య యాదవ్, మల్లేష్, రమేష్ గౌడ్, పూరుడి కృష్ణ, గోవిందు, అర్. నారాయణ, అనిల్ సింగ్. బస్తివాసులు అనిల్ కుమార్, నరేష్, బాలకృష్ణ, చంద్రశేఖర్, మహేందర్, రాజు, గోపాల్, యాదయ్య, సంతోష్, నరసింహ, దశరథ్, శ్రవణ్, సంతోష్, బాలరాజు, సత్యనారాయణ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన బీజేపీ నాయకులు



సారంగాపూర్, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ ఒడ్డెర కాలనీ గ్రామానికి చెందిన పల్లెపు ఎంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిగా సోమవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి 3500 రూపాయల ఆర్థిక సహాయాన్ని సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ అందజేశారు. ఆయనతో పాటు జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు బద్దెల గంగరాజం మండల యువ మోర్చా కార్యదర్శి చిరంజీవి వంశీ స్థానిక కార్యకర్తలు ఉన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను కలిసిన ఏలిమినేడు భూ బాధితులు



ఇబ్రహీంపట్నం జనవరి 17ప్రజాపాలన ప్రతినిధి : ఎలిమినేడు గ్రామ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం ఎలిమినేడు గ్రామ రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏలిమినేడ్ భూములలో అల్లకల్లోలం సృష్టిస్తున్న టువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2019 నోటిఫికేషన్ సర్వ్ ప్రకారం రైతులకు ఏంత భూమి ఉందో అంతే భూమికి నష్టపరిహారం ఇవ్వాలి. ఏదైతే రైతు బంధు గతంలో ప్రభుత్వం ఇచ్చిందో రైతుకు అదేవిధంగా నష్టపరిహారం ఇవ్వాలి 2019 సర్వే ప్రకారం రైతులకు ఎంత భూమి ఉంటే 2021 -22 సంవత్సరానికి ప్రభుత్వం రైతులకు ఇప్పుడు వెయ్యాలి. బోర్లకు బావులకు చెట్లకు రైతుల భూమికి నష్టపరిహారం కట్టాలి.పి ఓ టి లో ఉన్నవారికి సర్టిఫికెట్లు ఉన్నవారికి కూడ కట్టి ఇవ్వాలి 18 సంవత్సరాలు దాటి పెళ్ళిలు కానీ రైతు కుమారల కు ఏడు లక్షల రూపాయలు మల్లన్న సాగర్ లో ఇచ్చారో అదే విధంగా ఇక్కడ కూడా ఇవ్వాలి. ప్రభుత్వం రైతుల భూమిని కంపెనీలకు ఆరోస్పేస్, అప్పజెపడంతో దాదాపు నాల్గు వందల మందికి పైగా నష్టపోతున్నారు.ఎలిమినేడు రైతులకు 300 గజాల ప్లాటు కూడా ఇవ్వాలి భూముల కోల్పోయిన రైతులకు ఇవ్వాలి.%ఋా ××జ% ఈ గ్రామంలో భూమి కోల్పోయింది కాబట్టి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలి అభివృద్ధి కూడా మరియు ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి రైతులకు అన్యాయం జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాము.రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తురైతులకు న్యాయం జరగని యడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తాం. ఏలిమినేడ్ గ్రామ రైతు సమస్యలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి తెలియజేస్తాం.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి,నిట్టు శ్రీశైలం, మండల అధ్యక్షుడు దండే శ్రీశైలం ,ఏలిమినేడ్ భూ బాధితుల సంగం అధ్యక్షుడు బస్సు శ్రీకాంత్ రెడ్డి, మందగోపాల్, లక్ష్మి మ్మ, నాగరాజు విజేంద ర్,బుగ్గ రాములు ,చెంద్రయ్య కుమార్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని కలెక్టర్ కు వినతి పత్రం



రాయికల్ 17 జనవరి( ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం కిష్టంపెట్ గ్రామం అదే గ్రామ శివారులో సర్వే నెంబర్ 152 నందు గల ప్రభుత్వ భూమిని సుమారు 40సంవత్సరాల నుండి గ్రామస్తులందరు స్మశాన వాటిక క్రింద ఉపయెూగించుకోవడం జరిగింది. ఇట్టి ప్రభుత్వంభూమిని కొందరు అదే గ్రామానికి చెందిన భూకబ్జా దారులు స్వంత ట్రాక్టర్లతో దున్ని కబ్జా చెయ్యడానికి ప్రయత్నించు చున్నారు. ఈ ప్రభుత్వ భూమి సర్వెనెంబర్ 152 విషయంలో గతంలో రాయికల్ తహశీల్దార్ కు ధరఖాస్తు చెయ్యగా ఆయన మొఖపై పరిశీలించి సర్వెనెంబర్ 152 ప్రభుత్వ భూమికి కొలతలు చేసి హొద్దులు నిర్ణయించారు. కానీ కబ్జా దారులు ఇట్టి భూమిని రెండు మూడు సార్లు కబ్జా చేయుటకు ప్రయత్నించినపుడు గ్రామస్థుల%శీ%దరు అడ్డుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమించరాదని కబ్జా దారులను అడ్డుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు మరియు జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కు అలాగే రాయికల్ తహశీల్దార్ కుందారపు మహేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేశిన వారిలో సర్పంచ్ జాన స్వరూప గోపి, ఎంపీటిసి శంకరయ్య, ఏ.ఎమ్.సి డైరెక్టర్ తిరుపతి, రాజేశ్వర్ రెడ్డి, రమేష్, అంజగౌడ్, లక్ష్మారెడ్డి, నారాయణ, రాజారెడ్డి, గ్రామ రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తులేకలన్ గ్రామం లో క్రిడోఉత్సవాలు బహుమతులు అంద చేసిన సీపీఎం నాయకులు



ఇబ్రహీంపట్నం జనవరి 17ప్రజాపాలన ప్రతినిధి : నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన క్రీడోత్సవాలు బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్ జిల్లా కమిటీ సభ్యులు కిషన్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ గారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి నవచైతన్య యువజన సంఘం మరియు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఉన్న యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రతిసంవత్సరం నిర్వహించడం శుభ పరిణామమని కొనియాడారు ప్రభుత్వం గ్రామంలో ఉన్న క్రీడాకారులను గుర్తించే విధంగా క్రీడా పోటీలు నిర్వహించి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు నవ చైతన్య యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గిరి, మహేష్ గారు మాట్లాడుతూ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా శ్రమదానం కార్యక్రమాలు మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ క్రీడ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ కబడ్డీ చెస్ క్యారమ్స్ టగ్ ఆఫ్ వార్ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించామని వీటిలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ పార్టీ కార్యదర్శి కోడూరు రమేష్ గారు మరియు నవ చైతన్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుసింగారం లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్..



పాలేరు జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి : గట్టుసింగారంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు నెల్లూరు వీరభద్రం, కో ఆప్షన్ మహమ్మద్ అలీలి సుమారు 163 మంది తిరుపతమ్మ తల్లి వారి భక్తులు బిక్షలో పాల్గొన్న స్వాములు.

## కలలు నిజం కావాలి..

### 2022స్వచ్ఛసర్వేక్షన్ అవగాహన సదస్సు



ఇబ్రహీంపట్నం జనవరి తేది 17 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ లో స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరిలు మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు చేసి రోడ్లపై పడకుండా పరిశుభ్రతను పాటిస్తూ మున్సిపల్ కి సంబంధించిన ఆటోలలో వేయాలని వారు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటిస్తూ తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలి అని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ జీరో వేస్టేజ్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ ఆధ్వర్యంలో, క్రిస్టియన్ ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ చెరుకూరి రాజుపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల మమత, హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్స్ జంగయ్య,మహేష్, శేఖర్ మహేష్ ఎల్లయ్య,సన్నుత్,కర్ణకర్,కృష్ణ పల్,ఏసురత్నం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కరణాలకు ఆర్థిక సహాయం అందజేత...



బీరుపూర్, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ మంగేల గ్రామంలో గురునాథం రాజవ్వ మరణించడంతో మంగేల వైకుంత దామంలో మొదటి దహన సంస్కారణాలు నిర్వహించారు. దహన సంస్కారణాలు చేసినందుకు సోమవారం రోజున వారి కుటుంబానికి గ్రామ పంచాయితీ తరుపున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుంచు శారదనరేందర్ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు ఉప సర్పంచ్ దుంపేట వెంకటేష్ వార్డ్ మెంబెర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల సాయిబాబా ఆలయం లో పూజలు, పల్లకి సేవ



కొడిమ్యాల, జనవరి 17( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగా పూజలు, పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం జనార్ధన్, ఉపాధ్యక్షులు రాపర్తి సత్యం, ప్రచార కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, కోశాధికారి పాలకుర్తి శ్రీనివాస్ ,సహ కోశాధికారి జమాల్ పురి శ్రీనివాస్, చెన్న నరేందర్, పూజారి నాగరాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఉద్యమ నాయకుడిని నియమించాలి

### మాదిగ జేఏసీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు చిలుక సంతోష్



జన్నారం రూరల్, పిబ్రవరి 17, ప్రజాపాలన:ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా తెలంగాణ ఉద్యమ నాయకుడైన డాక్టర్ నిడమర్తి రవిని నియమించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు చిలుక సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవి కి ఉద్యమం లో జైలుకు వెళ్లి తెలంగాణ ఆకాంక్షను బలంగా వినిపించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 17.5 ఉన్న మాదిగల ప్రతినిధి ఐన రవికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు., ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి మండల్ ఇన్చార్జ్ కత్తెర పాక రాజేష్ ,అధ్యక్షులు ప్రభుదాస్, వెంకటేష్ ,రవి, రవీందర్, శ్రీనివాస్, వినోద్, మహేష్, లక్ష్మణ్, రాజన్న , తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

బతుకమ్మ పండుగ మహిళలు ఆడుకునే ప్రత్యేకమైన పండుగ. మహాలయ అమావాస్య/పెత్రమాస తర్వాతి రోజు నుండి బతుకమ్మ పండుగ మొదలవుతుంది. పూలు సిబ్బిలో పేర్చి లేదా ఇంటిముందు గుంత తవ్వి అలికి, ముగ్గులు వేసి అందులో పూలు వేసి పెళ్లికాని ఆడపిల్లలు బొడ్డెమ్మ అని ఆడుతారు. మహిళలు రోజూ సాయంత్రం బతుకమ్మ ఆడుతుంటారు. దసరాకి ఒక రోజు ముందుగాని, ఒకరోజు తర్వాత గాని సద్దుల బతుకమ్మ పండుగను రకరకాల పూలు పేర్చి పెద్ద ఎత్తున చేస్తారు. అమ్మలు, అక్కలు, పెళ్ళయినవాళ్లు, ముసలి ముత్తయిదువలతో సహా వెండి, బంగారు కర్ర కోలలతో ఆడుతూ బతుకమ్మ పాటలు పాడతారు. ముసలి వాళ్లు పాడుతుంటే కొత్తగా పెళ్ళయిన వాళ్లు నేర్చుకుంటారు.

ఈ బతుకమ్మ పండుగకు సత్తు పిండిని రకరకాలుగా తయారు చేస్తారు. కొబ్బరి సత్తు పిండి, మొక్కజొన్నలు వేయించి చేసిన సత్తుపిండి, జొన్నలు వేయించిన సత్తు పిండి ఇలా ఇంకా ఎన్నో రకాల సత్తు పిండిలు తయారు చేస్తారు. వెదురు సిబ్బిలు సత్తు పిండి కోసం ప్రత్యేకంగా వాడతారు. పూలతో అందంగా తయారు చేసిన బతుకమ్మలో తంగెడు పూలు, గుమ్మడి పూలతో తప్పనిసరిగా అలంకరిస్తారు.

ఏ వీధికి ఆ వీధిలో ఆడుకొని అందరు కలిసి సమీపంలోని చెరువుకుగాని, నీటి కాలువకు గాని పూల బతుకమ్మను తీసుకొని వెళ్లి అక్కడ పూల బతుకమ్మను 'పోయిరావమ్మ' అంటూ నీళ్లల్లో విడుస్తారు. ఆ తరువాత సత్తు పిండి ఇచ్చుకో వాయనం, పుచ్చుకో వాయనం అంటూ సన్నిహితులు పరస్పరం ఇచ్చుకుంటారు. మాకు, చిన్న పిల్లలకు, పెద్దవాళ్లకు, కొత్తగా పెళ్లయినవారికి, తల్లులకు ఇది గొప్ప పండుగ. మహిళలకు ఏడాదిలో అతిముఖ్యమైన పండగ బతుకమ్మ పండుగే. కొత్త చీరలు, కొత్త బట్టలు కట్టుకుంటారు. కొత్తగా పెళ్లయిన ఆడపిల్లలకి అత్తగారి తరఫున బతుకమ్మలను, వెండి, బంగారు, కట్టె కోలలను కొని ఇస్తారు. వాళ్లు అత్తగారింట్లో లేదా తల్లిగారింట్లో బతుకమ్మ పండుగ చేసుకుంటారు. మేము అమ్మ, అమ్మమ్మలవెంట బతుకమ్మ పండుగకు బతుకమ్మను అంపుటానికి (నిమజ్జనానికి) చింతకుంట చెరువుకు ఉత్సాహంగా వెళ్లేవాళ్లం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## సేవాసదనములో కోమటిడి వారి పుట్టినరోజు వేడుకలు



మధిర జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర వాస్తవ్యులు మధిర శివాలయం మాజీ చైర్మన్ మరియు మధిర సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీ లికోమటిడి శ్రీనివాసరావులి పుట్టినరోజు మరియు వారి కుమారుడు లికోమటిడి సాయి కిరణ్‌లి గార్ల పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ వసంతమ్మగారి సేవాసదనము మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు ఈ సందర్భంగా సేవా సదనము డైరెక్టర్ డాక్టర్ కె షీలా రాము మాట్లాడుతూ కోమటి శ్రీనివాస్ రావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటి శ్రీనివాస రావు కుటుంబం మాధవ సేవే మానవ సేవ అని అనేక కార్యక్రమాల్లో సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో అనే విధంగా శ్రీనివాసరావు గారి కుటుంబం వారు ఎప్పుడూ ఆపదలో ఉన్నవారికి ఆదుకునే వారికి తోచింది సాయం చేయటం పలువురికి ఆదర్శంగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేస్తూ వారి తండ్రిగారి తల్లి గారికి జ్ఞాపకార్థం అనేక అన్న అన్నదాన కార్యక్రమాలు చేయడం విశేషం మధిరవాస్తవాలుగాఅనేక కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ఆయన ఎప్పుడు నిండు నూరేళ్లు ఆయు తో వారి కుటుంబం ఉండాలని మధిర ప్రాంత ప్రజలు అభిమానులు కోరుకుంటున్నారు వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు అభినందించిన వారు మధిర సేవా సమితి వారు కమ్మ సామాజిక వర్గం మీడియా నుంచి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు వారి కుటుంబానికి ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలని నిండు నూరేళ్ళు ఉండాలని వారు కోరారు.




## స్నేహ టీవీ ప్రజాపాలన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ వజ్జా రమ్య..





పాలేరు జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన స్నేహ టీవీ, ప్రజాపాలన దినపత్రిక నూతన సంవత్సర 2022 క్యాలెండర్ ని నేలకొండపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వజ్జా రమ్య, తాసిల్దారు దారా ప్రసాద్, ఎంపీడీవోజమాలరెడ్డి, అధికారుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి తహసిల్దార్ దారా ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిక్సూచిగా స్నేహ టీవీ ప్రజాపాలన దినపత్రిక నిలిచిందన్నారు. మున్ముందు బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజానీక సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగాలని అన్నారు. నేలకొండపల్లి టిఆర్ఎస్. పార్టీ మండల. అధ్యక్షులు. ఉన్నాం బ్రహ్మయ్య, మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారంలో ప్రజా పాలన ముందు వరుసలో నిలుస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్న ప్రజాపాలన దినపత్రిక ను పలువురు అభినందించారు కార్యక్రమంలో నేలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ కోటి సైదా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు. వజ్జా శ్రీనివాస రావు, కోనాయి గూడెం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు. మేకల వెంకటేశ్వర్లు. ఎంపిడిఓ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



మంచిర్యాల బ్యూరో, జనవరి17, ప్రజాపాలన : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా అన్నదానం ను దాత కొంకుముట్టి లావణ్య వెంకటేశ్ దంపతుల సహకారంతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు కటుకం హరీష్, ముక్తా శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవీక్లబ్ అనేక సేవా కార్యక్రమాలలో ముందుగా నిలుస్తుందని ఇందులో భాగంగానే ప్రతీ నెల రైల్వే స్టేషన్ ముందు దాతల సహకారంతో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిరుపేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సిరిపురం శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల ముఖేష్, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్, జోన్ చైర్మన్లు కాచం సతీష్, కొంకుముట్టి వెంకటేశ్, వాసవీక్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, జిల్లా వికెఎస్పి ఇంచార్జి అప్పాల శ్రీధర్, వాసవీక్లబ్ సభ్యులు గౌరిశెట్టి ధనలక్ష్మి, మల్యాల యోగేశ్వర్, గడ్డం రమాదేవి రమేష్, ఎర్రం వెంకటేష్, ముక్తా వేణు, గంప నాగేందర్, కొలిపాక విఘ్నేష్, ముస్త్యాల శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, తనుకు శ్రీనివాస్, పడకంటి ప్రవీణ్, ముక్తా శ్రీనివాస్, కొత్త కృష్ణ, చందూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు ఎస్సీ కాలనీలో గల అంగనవాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు....



ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి:సోమవారం నాడు బనిగండ్లపాడు ఎస్సీ కాలనీ నందు గల అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలను పరీక్షించి టాబ్లెట్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించే కిట్లను వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ప్రభుత్వం వారు అందించే ప్రయోజనాలు పొందాలని 102,108 సేవలను వినియోగించుకోవాలని సుఖ ప్రసవాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం రత్నమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ "టియూ టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ"



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 17 (ప్రజాపాలన) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో "టి యు టి ఎఫ్", 2022,నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుడు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. విద్య అభివృద్ధి జరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఉపాధ్యాయుడు విద్యార్థులను ఆ దిశగా సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పెండ్యాల సదాశివ్, వెంకట్రావు, టిఆర్ఎస్ నాయకులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల చెంతకే సీఎం సహాయనిధి చెక్కులు..

### ఇంటింటింకి వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, జనవరి 17 ( ప్రజాపాలన ప్రతినిధి): వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ సీఎంసహాయనిధి నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన లక్షల రూపాయల విలువైన చెక్కులను పట్టణంలోని వివిధ వార్డులలో నేరుగా లబ్ధిదారుల ఇండ్ల వద్దే ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేసినారు. ఈ క్రమంలో పట్టణంలోని లింగంపేట, బీట్ బజార్, గణేష్ నగర్, గాంధీ నగర్, ఖీల గడ్డ, గంజ్, సుతారిపేట్ ఏరియా లలో 14 మంది లబ్ధిదారులకు సుమారు 7లక్షల 32వేల విలువగల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఇంత పెద్ద మొత్తంలో రావడం చాలా ఆనందదాయకం అని సీఎం సహాయనిధి ద్వారా నిరుపేద వర్గాలకు అతి తక్కువ కాలంలోనే సహాయం అందడం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ద్వారానే సాధ్యమైందని అన్నారు. సీఎం సహాయ నిది ద్వారా ఇప్పటి వరకు 3400 చెక్కుల ద్వారా దాదాపు 30 కోట్ల రూపాయల వరకు లబ్ధిదారులకు అందించామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి లబ్ధిదారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజహిద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కౌన్సిలర్లు భారతి రాజన్న, పంబాల రామ్ కుమార్, పిట్ట ధర్మరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ మోసిన్, కో ఆప్షన్ రియాజ్ మామా, బిసి పట్టణ పార్టీ అధ్యక్షుడు లవంగరాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అమీన్ భాయ్, బేజ్జంకి లక్ష్మన్, ముకీమ్, ఎఎంసి డైరెక్టర్ విజయ్, మేక పవన్, జంగిలి రాజేష్, ఫిరోజ్, ఫాయాజ్, ఇతేమధ్ ఉల్ హక్, జమీల్, నరేష్, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్, నర్సయ్య, మహేష్, డాన్ శ్రీను, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాధి పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : కరోనా వ్యాధి పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తాండూర్ ఎస్ ఐ అబ్దుల్ రావు పూ చెప్పారు ప్రతి ఒక్కరూ మా స్కూలు ధరించాలని సోషల్ డిస్టెన్స్ పాటించాలని చెప్పారు సోమవారం రోజు పట్టణంలో విస్తృతంగా పర్యటించి కరుణ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన చెప్పారు తాండూర్ కరుణ వ్యాధి ప్రారంభమైందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి మాస్కులు ధరించి సోషల్ డిస్టెన్స్ పార్టీ నుంచి కరుణ వ్యాధి రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు తాండూరు పట్టణంలోని భద్రేశ్వర చౌరస్తా బస్టాండ్ చౌరస్తా షాపింగ్ మాల్ చౌరస్తా ఇతర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్సై పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భూముల సమస్యలకు పరిష్కారం చూపుతాం..



ఎర్రుపాలెం జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: భూముల సమస్యలకు పరిష్కారం చూపుతాం అని ఖమ్మం జిల్లా ఆర్డిఓ రవీంద్రనాథ్ అన్నారు. మండల పరిధిలోని పెద్ద గోపవరం, రేమిడిచర్ల, అయ్యవారిగూడెం గ్రామాల పరిధిలోని రెవెన్యూ భూములలో పిటిఓ పట్టాల ఆన్లైన్ లో లేకపోవడంతో రైతులు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. త్వరితగతిన రైతులకు సంబంధించిన భూముల పెండింగ్ లను జాబితా తయారు చేసి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కెఎమ్ఎ అన్సారీ,ఆర్ఐలు లక్ష్మయ్య, భాష తదితరులు ఉన్నారు.

## శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం, శివాలయం దాతల సహకారంతో అన్నదానం



మధిర జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర శివాలయం నందు ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమం లో భాగంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు ప్రతి సోమవారం దాతల సహకారంతో మధ్యాహ్నం శివాలయంలో అన్నదానం జరుగును. ఈరోజు అన్నదాతలు వంగర వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య ఛాయాదేవి ,మధిర వాస్తవాలు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ వంకాయలపాటి నాగేశ్వరరావు , ధర్మకర్త పబ్బతి రమేష్, మైనీడి జగన్ మోహన్ రావు, పూజారులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ మరియు కమిటీ మెంబర్స్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు



ఎర్రుపాలెం డిసెంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం లోని పెగళ్ళపాడు గ్రామంలో టీఆరెఎస్ పార్టీ నాయకులు సగ్గుర్తి వెంకట్రాములు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధువును ఆశీర్వదించిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు. అనంతరం డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ వివాహం అన్నది అన్ని విషయాల్లో ఘనమైనది అని, మరో వసంతం నిండిన మీ దాంపత్యం అనునిత్యం సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరావు, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## లక్ష యాభై వేల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, జనవరి 17 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ గోవింద్ పల్లి కి చెందిన కొలగాని శ్రీనివాస్ ఆటో డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తూ కాలుకు శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఇట్టి విషయాన్ని అల్లిపుర్ టిఆర్ఎస్ నాయకులు ఎంబరి వెంకటేష్, మహేష్ లకు తెలపగా వారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసి సమస్యను వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చికిత్స కు అవసరమైన లక్ష యాభై వేల రూపాయల ఎల్వోసి ని సోమవారం శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్వార్టర్స్ లో అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు శ్రీనివాస్ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహేష్, పిఏసిఎస్ చైర్మెన్ రాజలింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రావు, ఉప సర్పంచ్ సాగర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రవెని తిరుపతి, ఆర్ఎస్ఎస్ ఎస్ కన్వీనర్ సత్యం, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, గ్రామ కార్యదర్శి భూమయ్య తదితరులు ఉన్నారు.



# పుష్పరాజ్ క్రేజ్ కి అమూల్ టీమ్ ఫిదా





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన తాజా పాన్ ఇండియా మూవీ పుష్ప ది రైజ్. సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని ముత్యం షెట్టి మీడియాతో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించింది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ మూవీ గత ఏడాది డిసెంబర్ 17న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలై సంచలన విజయాం సాధించింది. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వరంగా దూసుకుపోతోంది. ఈ మూవీ విడుదలై నెలరోజులు కావస్తున్న బాక్సాఫీస్ వద్ద ఏమాత్రం జోరు తగ్గడం లేదు. అంతే కాకుండా ఓటీటీలో విడుదలైనాక జోరు తగ్గుతుందని అంతా భావించారు కానీ ఓటీటీ రిలీజ్ తరువాత ఈ మూవీపై క్రేజ్ మరింతగా పెరిగింది. వసూళ్ల పరంగానూ రికార్డులు సృష్టిస్తోంది. ఇంత కాలం స్టైలిష్ స్టార్ గా పేరు తెచ్చుకోవడమే కాకుండా స్క్రీన్ పై స్టైలిష్ గా కనిపించే బన్నీ తొలి సారి ఊర మాస్ పాత్రలో కనిపించిన తీరు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా అతని మేనరిజమ్స్ డైలాగ్స్ సినిమాకు హ్యూజ్ క్రేజ్ని తెచ్చిపెట్టింది. పుష్పరాజ్ పాత్రలో బన్నీ కనిపించిన తీరు అభిమానులతో సినీ ప్రియుల్ని కూడా ఫిదా చేసింది. దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ రికార్డ్స్ క్రియేట్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ మూవీకి అమూల్ టీమ్ క్రేజీగా ట్రీట్ ఇచ్చారు. ఇప్పటికే ఈ మూవీలో బన్నీ చెప్పిన డైలాగ్ దేశ వ్యాప్తంగా ట్రెండింగ్ అవుతున్న విషయం తెలిసిందే. అంతే కాకుండా ఈ మూవీలోని పాటలకు ప్రముఖ స్టార్స్ సెలబ్రిటీలు స్టెప్స్ వేస్తూ వేరల్ చేస్తున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీ క్రేజ్ కి తాజాగా ప్రముఖ డైరీ బ్రాండ్ అమూల్ ఫిదా అయింది. పుష్పక్ ద స్లైస్ పేరుతో ఓ పోస్టర్ ని రిలీజ్ చేసి పుష్ప టీమ్ ని అభినందించింది. అంతే కాకుండా బన్నీ రష్మిక పాత్రలని పోలివుండేలా కార్టూన్స్ ని క్రియేట్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చింది. అమూల్ టాపికల్ సరికొత్త యాక్షన్ డ్రామా మూవీ భారీ హిట్ అంటూ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. అంతే కాకుండా ఈ పోస్ట్ కు అముల్లు.. అర్జున్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్ట్ కి బన్నీ రిప్లై ఇచ్చాడు. అల్లు టు మల్లు టు అములు అర్జున్ అంటూ లవ్ ఎమోజీని షేర్ చేశారు బన్నీ.

## మహేష్ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ ?



సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కలయికలో రాబోతున్న క్రేజీ సినిమాలో మరో కీలక పాత్రలో బాలీవుడ్ మాజీ హీరో సునీల్ శెట్టి కనిపించబోతున్నాడు. నిజానికి ఈ పాత్రలో కన్నడ సీనియర్ హీరో వి. రవిచంద్రన్ నటించబోతున్నాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు సునీల్ శెట్టి పేరు వినిపిస్తోంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా క్రేజీ హీరోయిన్ పూజా హెగ్డే నటిస్తోంది. ఫిబ్రవరి నుంచి షూట్ స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ముందుగా మహేష్ పై సోలో సాంగ్ ను అలాగే ఒక ఫైట్ ను తీస్తారట. ఆ తర్వాత లాంగ్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తారట. ఇక పదకొండు సంవత్సరాల తరువాత మహేష్ త్రివిక్రమ్ కలయికలో సినిమా వస్తుండే సరికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఎన్టీఆర్ తో 'అరవింద సమేత, అల్లు అర్జున్ తో 'అల వైకుంఠపురములో' వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత త్రివిక్రమ్ ఈ సినిమా చేస్తున్నాడు. అందుకే ఈ సినిమా పై రెట్టింపు అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని హారిక హాసిని క్రియేషన్స్ నిర్మించిబోతుంది.

# రిస్క్ తీసుకోలేమంటున్న టాలీవుడ్ స్టార్స్..!




కోవిడ్ ఫస్ట్ వేవ్ మరియు సెకండ్ వేవ్ తర్వాత టాలీవుడ్ లో స్టార్స్ అందరూ జాగ్రత్తలు తీసుకుంటూ షూటింగ్ లలో పాల్గొన్నారు. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా కరోనా మరియు కొత్త వేరియంట్ ఓమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో స్టార్స్ ఎవరూ రిస్క్ తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఇటీవల కాలంలో పలువురు నటీనటులు - సిబ్బంది వైరస్ బారిన పడటంతో అనేక చిత్రాల షూటింగ్ లు నిలిపివేయబడ్డాయి. ఇప్పుడు చిరంజీవి - బాలకృష్ణ - వెంకటేష్ - పవన్ కళ్యాణ్ - రామ్ చరణ్ - అల్లు అర్జున్ వంటి అగ్ర నటులందరూ తమ రాబోయే చిత్రాలను సెట్స్ పైకి తీసుకురావడానికి సిద్ధంగా లేరని తెలుస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలను లైన్ లో పెట్టిన మెగాస్టార్ చిరంజీవి.. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని వారాల పాటు ఇంటికే పరిమితం కావాలని నిర్ణయించుకున్నాడట. అలానే నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని చిత్రాన్ని ఈ జనవరిలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లాలని ప్లాన్ చేయగా.. ఇప్పుడు మరికొన్ని రోజులు ప్రీ ప్రొడక్షన్ మీదనే దృష్టి పెట్టాలని భావిస్తున్నారట. కోవిడ్ నుంచి కోలుకున్న మహేష్ బాబు ప్రస్తుతం హెూమ్ ఐసోలేషన్ లోనే ఉన్నారు. షూటింగ్ లో పాల్గొనడానికి ఇంకాస్త సమయం తీసుకోనున్నారు. ఇక ఇటీవలే రష్యా నుంచి తిరిగి వచ్చిన పవన్ కళ్యాణ్.. 'హరి హర వీరమల్లు' షూటింగ్ పునః ప్రారంభించాలని అనుకున్నారు. కానీ కరోనా నేపథ్యంలో ఇంకా సెట్స్ లో అడుగుపెట్టలేదు. అల్లు అర్జున్ 'పుష్ప: ది రూల్' చిత్రాన్ని ఫిబ్రవరిలోనే స్టార్ట్ చేయాలని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు అనుకూలిస్తే మార్చిలో సెట్స్ మీదకు వెళ్లాలని అనుకుంటున్నారట. అలానే ట్రిపుల్ హీరోలు ఎన్టీఆర్ - రామ్ చరణ్ కూడా షూటింగ్ కు కాస్త బ్రేక్ తీసుకొని ఫ్యామిలీతో గడుపుతున్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క కరోనా భయంతో నవీన్ పొలిశెట్టి సినిమాకు డేట్స్ ఇవ్వడం లేదని ప్రచారం జరుగుతోంది. ఇలా టాలీవుడ్ స్టార్స్ అందరూ జనవరి - ఫిబ్రవరిలో చిత్రీకరణలో పాల్గొనడానికి మానసికంగా సిద్ధంగా లేరని తెలుస్తోంది. రోజురోజుకూ కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరగడంతో.. తమ సినిమాల షూటింగ్ లను ప్రస్తుతానికి హెూల్డ్ లో పెడుతున్నారు. కేసులు తగ్గి పరిస్థితులు సానుకూలంగా మారితే తిరిగి సెట్స్ లో అడుగుపెట్టే అవకాశం ఉంది.

# క్రేజీ ప్రొడక్షన్ కంపనీతో సామ్ బిగ్ డీల్



సమంత ని వ్యక్తిగత సమస్యలు చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా ఆమె కెరీర్ మాత్రం రాకెట్ స్పీడుతో దూసుకుపోతూ ఆశ్చర్యపరుస్తోంది. బాలీవుడ్ సిరీస్ ఫ్యామిలీ మెన్ - 2 సిరీస్ తో దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న సమంత ఆ తరువాత హీరో నాగచైతన్యతో విడాకులు తీసుకుంటున్నానని ప్రకటించి షాకిచ్చింది. అప్పటి నుంచి మానసికంగా ఎమోషనల్ అయిన సామ్ తన స్నేహితులతో కలిసి తీర్థయాత్రలు చుట్టొచ్చేసింది. ఆ తరువాత మళ్లీ సినిమాల్లో నటించడం మొదలుపెట్టింది. పుష్పలో స్పెషల్ సాంగ్ చేసి మరింత పాపులారిటీని సొంతం చేసుకున్న సామ్ ప్రస్తుతం బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. అంతే కాకుండా భారీ క్రేజ్ ని సొంతం చేసుకుంది. ఫ్యామిలీ మెన్ 2 సిరీస్ తో సౌత్ లోనూ తన సత్తా చాటుకున్న సామ్ ఇప్పుడు అక్కడి మేకర్స్ కి హాట్ ఫేవరేట్ గా మారింది. గుణశేఖర్ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న శాకుంతలం మూవీని పూర్తి చేసిన తాజాగా యశోదలో నటిస్తోంది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ లో పాల్గొంటున్న సామ్ తాజాగా మరో సారి ఫ్యామిలీ మెన్ డైరెక్టర్స్ తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ వెబ్ సిరీస్ త్వరలోనే ప్రారంభం కానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే బాలీవుడ్ కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ సమంతకు ఓ క్రేజీ ఆఫర్ ఇవ్వడమే కాకుండా ఆమెతో బిగ్ డీల్ ని కుదుర్చుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ సమంతతో మూడు చిత్రాలకు సంబంధించిన ఒప్పందం కుదుర్చుకుందట. బాలీవుడ్ లో యష్ రాజ్ ఫిల్మ్స్ కున్న క్రేజ్ అందరికి తెలిసిందే. దాంతో సమంత ఈ ఆఫర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని చెబుతున్నారు. యశోద తమిళంలో చేస్తున్న కాతువాకుల రెండు కాదల్ రాజ్ ఎన్ డీకెల వెబ్ సిరీస్ తరువాత యష్ రాజ్ ఫిల్మ్స్ చిత్రాల్లో సమంత నటించనుందని తెలిసింది. దీనికి సంబంధించిన అఫీషియల్ న్యూస్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం వుందని చెబుతున్నారు. అంతే కాకుండా యష్ రాజ్ ఫిల్మ్స్ లో చేయనున్న మూడు చిత్రాలకు గానూ సమంత భారీ పారితోషికం డిమాండ్ చేసిందని అందుకు వారు కూడా సాను కూలంగానే స్పందించారట. ఇదే నిజమైతే సామ్ కెరీర్ మరో దశ తిరిగినట్టే అంటున్నాయి టాలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలు.

# సూపర్ హిట్ సీక్వెల్ డైరెక్టర్ కన్ఫ్యూజన్





బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్ పాన్ ఇండియా స్టార్ రైటర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన రచన సారథ్యంలో పలు బాలీవుడ్ చిత్రాలు విడుదల అయ్యి ఘన విజయం ను దక్కించుకున్నాయి. బజరంగీ భాయిజాన్ సినిమా తో బాలీవుడ్ లో టాప్ స్టోరీ టెల్లర్ గా నిలిచిన విజయేంద్ర ప్రసాద్ ఇప్పుడు పలు సినిమాలకు కథలు అందిస్తున్నాడు. బాలీవుడ్ లో సినిమాల కథల విషయంలో విజయేంద్ర ప్రసాద్ తో చర్చలు జరిపేందుకు ఎంతో మంది స్టార్ ఫిల్మ్ మేకర్స్ ముందుకు వస్తున్నారు. ఇప్పుడు విజయేంద్ర ప్రసాద్ దృష్టి బాలీవుడ్ లో సూపర్ హిట్ అయిన బజరంగీ భాయిజాన్ సినిమాకు సంబంధించిన సీక్వెల్ పై ఉందని తెలుస్తోంది. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కథను సిద్ధం చేసినట్లుగా కూడా చెప్పుకొచ్చాడు. ఆర్ ఆర్ ఆర్ సినిమా ముంబయి ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ సమయంలో విజయేంద్ర ప్రసాద్ కథ సిద్దం చేస్తే బజరంగీ భాయిజాన్ సీక్వెల్ ను చేసేందుకు సిద్దం అన్నట్లుగా ప్రకటించాడు. అతి త్వరలోనే ఆ సినిమా మొదలు అవ్వడం ఖాయం అంటూ అంతా అనుకుంటూ ఉన్న సమయంలో అనూహ్యంగా రచయిత విజయేంద్ర ప్రసాద్ దర్శకుడి విషయంలో ట్విస్ట్ పెట్టాడు. బజరంగీ భాయిజాన్ సినిమా కు కబీర్ ఖాన్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఆయనే సీక్వెల్ కు డైరెక్షన్ చేస్తాడని చెప్పలేం అన్నట్లుగా విజయేంద్ర ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ సీక్వెల్ ను ఎవరి దర్శకత్వంలో చేయాలి అనేది సల్మాన్ ఖాన్ ఇష్టం. ఆయన నిర్ణయం అనుసారంగానే సీక్వెల్ మొదలు అవుతుంది అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేశాడు. కబీర్ ఖాన్ ప్రస్తుతం పలు ప్రాజెక్ట్ లను చేపట్టాడు. ఇప్పటికే షూటింగ్ దశలో కూడా ఆయన ప్రాజెక్ట్ ఉంది. కనుక ఆ సినిమాలను పూర్తి చేసేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. కనుక ముందే ఈ సినిమాను పట్టాలెక్కించాలంటే మరో దర్శకుడితో వెళ్లాల్సి ఉంది. మరి ఆ వేరే దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ అవ్వకూడదా అనే చర్చ కూడా జరుగుతోందట. సల్మాన్ ఖాన్ మరియు విజయేంద్ర ప్రసాద్ లు తమ అనుభవంతో ఈ సీక్వెల్ ను ముందుకు తీసుకు వెళ్తే ఖచ్చితంగా మంచి ఫలితం దక్కుతుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. కాని విజయేంద్ర ప్రసాద్ తెరకెక్కించిన ఏ ఒక్క సినిమా సక్సెస్ కాలేదు. కనుక ఆయన సినిమాలకు దర్శకత్వం వహించాలనే ఆలోచనను వదిలేశాడు. కనుక సీక్వెల్ కు మరెవ్వరైనా కొత్త దర్శకుడు వర్క్ చేస్తాడా అనేది చూడాలి.

# ప్రభాస్ సలార్ లో హైలైట్ సీక్వెన్స్ అదే !




నేషనల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న భారీ క్రేజ్ ప్రాజెక్ట్స్ లో 'సలార్' ఒకటి. పైగా పవర్ ఫుల్ యాక్షన్ చిత్రం ఇది. అందుకే, 'సలార్' సినిమా పై నేషనల్ రేంజ్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా సలార్ పై బాలీవుడ్ ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. పైగా కేజీఎఫ్ లాంటి హై వోల్టేజ్ మూవీ తీసిన 'ప్రశాంత్ నీల్' దర్శకత్వంలో రాబోతున్న సినిమా ఇది. అందుకే అంచనాలు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి. అయితే ఆ అంచనాలను అందుకోవడానికి మేకర్స్ కూడా భారీగా కసరత్తులు చేస్తున్నారు. ఈ సినిమా ప్రీ క్లైమాక్స్ లో ఓ యాక్షన్ సీక్వెన్స్ ఏకంగా 20 కోట్లు ఖర్చు పెట్టారట. హాలీవుడ్ స్థాయిలో ఈ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతుందని తెలుస్తోంది. .ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా శృతి హాసన్ నటిస్తోంది. ఆమెది ట్రాజెడీ క్యారెక్టర్ అని.. ప్రభాస్ శృతి హాసన్ మధ్య ట్రాక్ కూడా వెరీ ఎమోషనల్ గా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ ఉందని.. కాగా ఆ సాంగ్ కోసం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ కనిపించబోతుందని తెలుస్తోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989